

మేడారంలో 40కోట్లతో స్మృతివనం
2 లో..

నేటి ప్రభాత
# సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

రిపోర్టర్లు కావలెను
పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేటి ప్రభాత సూర్య తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం.
మరిన్ని వివరాలకు సంప్రదించగలరు.
9100900918
9100900931

ప్రచురణ : హైదరాబాద్ | ఎడిటర్ : పోలగోని రాజేశ్ | శుక్రవారం | 22- 08- 2025 | సంపుటి : 1 | సంచిక : 80 | పేజీలు : 8 | వెల : 4/-



## సభ సర్‌పోయింది!

- పార్లమెంట్ సమావేశాలు నిరవధిక వాయిదా
- బీహార్ సర్ వ్యవహారంతో చర్చలకు మంగళం
- విపక్షాల తీరుపై స్పీకర్ ఓం బిర్లా అసహనం

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు గురువారం నిరవధికంగా వాయిదా పడ్డాయి. నెలరోజుల ఈ సమావేశాలు ఆరంభం నుంచి కీలకమైన చర్చలకు వీల్లేకుండా, అత్యంత కీలకమైన ప్రజా సమస్యల ప్రస్తావన లేకుండా ముగిశాయి. సెషన్ జులై 21న ఆరంభం అయింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల సంబంధిత ఓటర్ల జాబితా సవరణల (సర్) అంశం ఆదినుంచి అంతం వరకూ వివాదాస్పదం అయింది. ఈ సర్

మిగతా 3వ పేజీలో..



## ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు పాస్

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు- 2025 ఎట్టకేలకు పార్లమెంట్‌లో పాసైంది. గురువారం రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. విపక్షాలు తీవ్ర ఆందోళన చేపడుతున్న నేపథ్యంలోనే బిల్లును పాస్ చేశారు. ఎటువంటి చర్చ లేకుండానే బిల్లుకు పచ్చజెండా ఊపారు. కేంద్ర ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఆన్‌లైన్‌లో జరిగే అన్ని రకాల మనీ గేమ్స్‌ను నిషేధిస్తూ

మిగతా 2వ పేజీలో..

## జస్టిస్ బి.సదర్శన్ రెడ్డి నామినేషన్

- ఉపరాష్ట్రపతి పదవికి ఇండియా కూటమి అభ్యర్థిగా బరిలోకి
- సుదర్శన్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ సోనియా సంతకం
- కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో నామినేషన్ పత్రాలు దాఖలు
- అన్నిపార్టీల మద్దతు కూడగట్టుకునేందుకు వ్యూహాత్మక అడుగులు
- ఎన్‌డీఏ కూటమికి గట్టి పోటీనిచ్చేందుకు కాంగ్రెస్ ప్రణాళికలు



4 లో..

## అసెంబ్లీలో ఎప్పుడు పెడతారు?

**కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై వాడీవేడిగా వాదనలు**
**నివేదిక కొట్టివేయాలని కోర్టును కోరిన కేసీఆర్, హరీశ్‌రావు**
**నిబంధనల ప్రకారం తమకు నోటీసులివ్వదని కోర్టుకు వెల్లడి**
**ఇరు పిటిషన్లపై విచారణ చేపట్టిన హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్**
**నివేదికపై చర్యలు ఎప్పుడు తీసుకుంటారని ప్రశ్నలవర్షం**
**నేడు మరోసారి విచారించనున్న ఉన్నత న్యాయస్థానం**



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు కాళేశ్వరం కమిషన్ నివేదికపై వేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. రెండు పిటిషన్లను కలిపి హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. ఐదు అంశాలను ప్రేయర్‌గా పేర్కొన్నారు పిటిషనర్లు. కేసీఆర్ తరఫున వాదనలను సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం వినిపించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక రద్దు చేయాలని కేసీఆర్, హరీష్ రావు కోరారు. కమిషన్ నియమిస్తూ గత ఏడాది జారీ చేసిన జీఓను కొట్టేయాలని కోర్టుకు విన్నవించారు. తమకు కమిషన్ నివేదికను ఇవ్వలేదని పేర్కొన్నారు. కమిషన్ విచారణ సమయంలో యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని పిటిషన్‌లో తెలిపారు. కాళేశ్వరం నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని పిటిషన్‌లో వెల్లడించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా బీఆర్ఎస్‌ని అప్రతిష్టపాలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోదని పిటిషనర్ తరుపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. రాజకీయ వ్యూహంతోనే జస్టిస్ ఘోష్ కమిషన్ నియామకం జరిగిందని వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని

మిగతా 2వ పేజీలో..

# యూరియా.. ఏదయా?





2 లో..

### రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- కాంగ్రెస్‌పై కావాలనే విష ప్రచారం : మంత్రి తుమ్మల



### ఎరువుల సరఫరా బాధ్యత కేంద్రానిదే

3 లో..

- ఎరువుల కోసం రైతులు ఇక్కట్లు
- ఫర్టిలైజర్ షాపులకు పరుగులు
- క్యూలైన్లలో నిలబడలేక అవస్థలు
- మానుకోటలో సొమ్మసిల్లిన రైతు
- తలకు గాయాలతో ఆస్పత్రికి
- యూరియా వస్తోందని బుజ్జగించే
- ప్రయత్నంలో కాంగ్రెస్ ప్రభుత్వం
- సర్కారు తీరుపై కర్షకుల్లో
- కట్టలు తెంచుకుంటున్న ఆగ్రహం

**హైదరాబాద్ - నేటి ప్రభాత సూర్య :** యూరియా కోసం రైతులు రోడ్డెక్కుతుంటే ప్రభుత్వం బాధ్యతాయుత ప్రకటన చేయడం లేదు. లేఖలు రాసినా స్పందించడం లేదు. ఇదేదో తమకు సంబంధించిన వ్యవహారం కాదన్న విధంగా మౌనంగా ఉన్నారు. తెలంగాణలో ఇటీవలి వరకు బిజెపి నేతలు ఎదురుదాడి చేశారు. తగినంతగా యూరియా సరఫరా చేసినా బ్లాక్ మార్కెట్‌కు తరలించారని విమర్శలు చేశారు. ఇంతగా బాధ్యతారహితంగా ప్రకటన చేయడం ఎంతవరకు సమంజసం. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. రాష్ట్రంలో ఎరువుల కొరత పాపం ముమ్మాటికీ రాష్ట్రంలోని కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీలదే. ఎరువులను కొందరు కాంగ్రెస్ నాయకులు బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటున్నారన్న ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలి. 70 లక్షల

మిగతా 2వ పేజీలో..



### రాష్ట్రాల ఆదాయం తగ్గకుండా చూడాలి

- జీఎస్టీ మీటింగ్‌లో డిప్యూటీ సీఎం భట్టి
- నిధుల పంపిణీ వాటాల ప్రకారం లేదని వాదన

2 లో..



### మూసీ నది సుందరీకరణ పేరుతో దోపిడీ

- మరోమారు రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు

3 లో..

## కాంగ్రెస్ పార్టీలో విభేదాలు సాధారణం

- ప్రతిపక్షాలు కావాలని రాద్ధాంతం
- ఏ పార్టీలోనైనా విభేదాలు కామన్
- మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు సర్వ సాధారణమని పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సాధారణ వర్గ విభేదాలను ప్రతిపక్షాలు తప్పుడు కోణంలో చూస్తూ.. తప్పడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఏ పార్టీలో అయిన వర్గ విభేదాలు ఉంటాయని, సమయాన్ని బట్టి అవి బయటకు వస్తాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె గురువారం మాట్లాడారు. వరంగల్ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని మంత్రి కొండా సురేఖ తెలిపారు. వరంగల్ ముంపునకు గురవుతుండడానికి నాలాల ఆక్రమణే కారణమని గుర్తించినట్లు పేర్కొన్నారు. వాటికి సంబంధించి సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. వరంగల్‌ను ముంపు ప్రాంతాలు లేని నగరంగా మార్చుతామని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం

మిగతా 2వ పేజీలో..

## తనపై మరిన్ని కుట్రలు

- కుట్రదారులే వేధింపులకు గురి చేస్తే ఎలా
- సింగరేణి కార్మికులకు ఎమ్మెల్సీ కవిత బహిరంగ లేఖ



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** సింగరేణి కార్మికుల కోసం పోరాడుతుంటే నాపై కుట్ర పన్నుతున్నారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. భారత రాష్ట్ర సమితిలో జరుగుతున్న పరిణామాలు అందరికీ తెలుసు. నా తండ్రికి రాసిన లేఖను నేను అమెరికా వెళ్లినప్పుడు లీక్ చేశారు. నాపై కుట్రలకు పాల్పడుతున్న వారిని బయటపెట్టాలని కోరితే.. నాపైనే కక్షకట్టారు. ఆ కుట్రదారులే నన్ను వివిధ రూపాల్లో వేధింపులకు గురి చేస్తున్నారు. నేను అమెరికాలో ఉన్న సమయంలోనే గౌరవ అధ్యక్ష ఎన్నిక జరిగింది. చట్టవిరుద్ధంగా టీబీజీకేఎస్ సమావేశం నిర్వహించి ఎన్నుకున్నారని

మిగతా 3వ పేజీలో..

## కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు

- యూరియా కోసం రైతులకు అగచాట్లు
- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి



**నల్లగొండ- నేటి ప్రభాత సూర్య :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటి నుంచి రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దానిలో భాగంగానే ఇప్పుడు యూరియా కష్టాలు అని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు. రైతులు నిద్రాహారాలు మాని చెప్పులు పెట్టుకుని అవస్థలు పడుతున్నారన్నారు. నల్లగొండలోని బీఆరెస్ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఎకరానికి రూ.20 వేల

మిగతా 2వ పేజీలో..



### రైలులో సేవలపై ప్రయాణికుల్లో తీవ్ర అసంతృప్తి

- ఒక్క ఏడాదిలోనే లక్ష ఫిర్యాదులు

2 లో..



### మావోయిస్టు అగ్రనేతలు లొంగుబాటు

- రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఎదుట ఇద్దరు సరెండర్
- మావోయిస్టులందరూ అడవులు వీడాలని సీపీ సుధీర్‌బాబు పిలుపు

3 లో..

## గల్లీ లాంటి గదుల్లో ఢిల్లీ స్కూలు!

**ఆట స్థలం లేదు.. అనుమతుల్లేవు**
**ఫైర్ సేఫ్టీ పర్మిషన్ అసలే లేదు**
**సాగర్ హైవేపై ది ఢిల్లీ వరల్డ్ స్కూలు**
**నిర్వహణ తీరు అంతా అయోమయం**
**మండల విద్యాధికారి పర్యవేక్షణ శూన్యం**
**అసలు ఎంఈవో ఉన్నట్టా? లేనట్టా?**




**తుర్కయంజాల్ -నేటి ప్రభాత సూర్య :** గుర్తింపులేని పాఠశాలలు విద్యార్థుల పాలిట శాపంగా మారుతున్నాయి. పాఠశాలకు గుర్తింపే ఉండదు.. ఫీజులు మాత్రం లక్షల్లో వసూలు చేస్తారు. అడ్మిషన్ ఫీజు, బుక్స్, యూనిఫాం, ప్రాజెక్టు తదితర పేర్లతో తల్లిదండ్రుల నుంచి అందినకాడికి లాగేస్తారు. ఏమాత్రం విద్యాశాఖ నిబంధనలు పాటించకుండా దర్జాగా అడ్మిషన్ల ప్రక్రియ జరుపుతారు. చదువులు చెబుతూ మధ్యమధ్యలో ఫీజుల వసూళ్లు చేపట్టి డబ్బులు సంపాదిస్తారు. తుర్కయంజాల్ పురపాలక సంఘం పరిధి 19వార్డు సాగర్ రహదారిపై అనుమతి లేని సెల్లార్‌తో కూడిన కమర్షియల్ బిల్డింగ్‌లో ది ఢిల్లీ వరల్డ్ స్కూల్‌ను విద్యా శాఖ నుంచి తాత్కాలిక పర్మిషన్ తీసుకొని నిర్వహిస్తున్నారు. నిబంధనలు పాతరేసి భవనానికి, స్కూల్‌కు ఎటువంటి అనుమతులు లేకున్నా పాఠశాల నిర్వహిస్తుండటం విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. సాగర్ ప్రధాన రహదారి కి స్కూల్ ఉండడంతో విద్యార్థులకు ప్రాణహాని జరిగే అవకాశాలు కూడా ఉంటాయి. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని తాత్కాలిక పర్మిషన్ అధికారులు ఎలా ఇస్తారని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పాఠశాల స్థాపించాలంటే విద్యాశాఖ నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. అందులో ముఖ్యంగా మద్యం దుఖాణాలు, ప్రార్థన మందిరాలకు పాఠశాల దూరంగా ఉండాలి. 24 శాఖల నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్(ఎన్ఓసీ) తీసుకోవాలి. భవన రిజిస్ట్రేషన్, అగ్నిమాపకం తప్పనిసరి. అయితే ది ఢిల్లీ వరల్డ్ స్కూల్ అనుమతి లేకుండానే నిర్వహిస్తున్నారు. ఇలాంటి పాఠశాలలపై మండల విద్యాధికారి చర్యలు తీసుకోకపోవడంలో మతలబ్ ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

## ఇండియా కూటమి తీరు దారుణం

**మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** లోక్ సభలో ఇం డియా కూటమి వ్యవహరిస్తున్న తీరు దురదృష్ట కరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రాజ్యాంగ సవరణను దేశమంతా స్వాగతిస్తుం దని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ సవరణ బిల్లు తీసుకొస్తే కాంగ్రెస్ ఎందుకు బాధపడుతోందని ప్రశ్నించారు. కాంగ్రెస్, ఇతర పార్టీల కోసం ఈ బిల్లు తీసుకురాలేదని, అన్ని పార్టీలకు వర్తించేలా బిల్లు తీసుకొచ్చామని కిషన్ రెడ్డి అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మద్దతు ఎవరడిగారని నిలదీశారు. చైనా, ఉక్రెయిన్ నుంచి రావాల్సిన యూరియా కొంత ఆలస్యమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం అడిగినా అడగపోయినా యూరియా ఇస్తామని తెలియజేశారు. 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు వస్తోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.



# యూరియా కోసం రైతుల అష్టకష్టాలు

- **సొమ్మసిల్లిపడిపోయిన రైతు..**
- **తలకు గాయాలు**

**మహబూబాబాద్- నేటి ప్రభాత సూర్య :** రాష్ట్రంలో యూరియా కోసం రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. తెల్లవారుజామునే సహకార కేంద్రాలకు వద్దకు చేరుకుని పడిగాపులు కాస్తున్నారు. కాంగ్రెస్ అసమర్ధ పాలనలో అన్నదాతలు అరిగోస పడుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో పదేండ్లు సాగును పండుగలా చేసిన రైతులు కాంగ్రెస్ ఏలుబడిలో ఒక్క యూరియా బస్తా కోసం రక్తం చిందించాల్సిన దుస్థితి నేడు రాష్ట్రంలో నెలకొంది. సాగు నీళ్లు ఇవ్వరు, కరెంట్ సరఫరా చేయరు, కనీసం ఎరువులు, పురుగు మందులు కూడా అందించడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైం దని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యూరియా బస్తాల కోసం రైతులు యుద్ధం చేయాల్సిన దారుణ పరిస్థితులు నేడు రాష్ట్రంలో నెలకొన్నాయి. తాజాగా మహబూబాబాద జిల్లా మరిపెడ మండలం మల్లమ్మ కుంట తండాకు చెందిన అజ్మీరా లక్క, విజయ అనే దంపతులకు 20 రోజులైనా యూరియా దొరకడం లేదని ఇవాళ ఇస్తున్నారని తెలిసి భార్య భర్తలు వచ్చి క్యూలైన్‌లో నిలబడ్డారు. అయితే లక్కకు గతంలో పక్షపాతం వచ్చి ఇబ్బంది పడుతున్నాడు. అదే బాధలో యూరియా కోసం గురువారం రాగా లైన్‌లో నిలబడి ఒక్కసారిగా సొమ్మసిల్లి మెట్ల పైనుంచి కింద పడడంతో తల పగిలి తీవ్ర



గాయమైంది. వెంటనే అక్కడ ఉన్న రైతుల కష్టాలను చూసి సరిపడా సిబ్బంది లక్కను ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ప్రభుత్వం ఇప్పటికైనా యూరియా సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

# మేడారంలో 40కోట్లతో స్మృతివనం

**మంత్రులు సీతక్క, లక్ష్మణ్ వెల్లడి**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** మేడారం గ్రామంలో దాదాపు రూ. 40 కోట్ల వ్యయంతో 29 ఎకరాల విస్తీర్ణంలో సమ్మక్క, సారలమ్మ స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్టు రాష్ట్ర మంత్రులు ధనసరి అనసూయ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలియచేశారు. గురువారం సచివాల యంలో వారు మాట్లాడుతూ, వచ్చే జనవరి 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు గతంలో మరెప్పుడూ లేనివిధంగా రూ.150 కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈసారి జాతరకు ముందస్తుగా నిధులు మంజూరు చేయడం వల్ల సకాలంలో జాతర పనులు పూర్తవుతాయని




అన్నారు. సమ్మక్క, సారలమ్మల చరిత్ర, వారి పోరాటాలు, గిరిజన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా మేడారం గ్రామంలో 29 ఎకరాల విస్తీర్ణంలో ప్రత్యేకంగా స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్టు మంత్రి అనసూయ వెల్లడించారు. మేడారంలో జంపన్న వాగు నుండి మేడారం గద్దెల వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డును విస్తరించి డివైడర్లు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. దీనితో పాటు అమ్మవార్ల గద్దెల చుట్టూ విస్తరణ, అభివృద్ధి పనులను ఆదివాసీ పూజారులతో చర్చించి చేపట్టనున్నట్టు తెలిపారు. గత జాతర ఏర్పాట్లకు రూ.110 కోట్లు కేటాయించగా ఈసారి జరిగే జాతరకు రూ.150 కోట్లు కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులు సీతక్క, లక్ష్మణ్‌కుమార్ ధన్యవా దాలు తెలియ చేశారు. తెలుగు ప్రజల గొప్ప జాతర సమ్మక్క సారలమ్మ జాతర. ప్రజలు ఎలాంటి అసౌకర్యానికి గురికా కుండా ప్రభుత్వం రూ.150 కోట్లు మం జూరు చేసిందని సీతక్క తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణప్రాంతాల్లో రూ.2,200 కోట్ల వ్యయంతో 1,15,089 పనులను చేపడుతున్నామని సీతక్క వెల్లడించారు. దీనిలో 1630 అంగన్వాడీ భవనాలు, 3157 గ్రామపంచాయితీ భవనాలు, ఇంకుడు గుంతలు, టాయిలెట్లు తదితర నిర్మాణాలను చేపడుతున్నట్టు వివరించారు. ఈ పనులను ఆయా నియోజక వర్గాల్లో ప్రజా ప్రతినిధులు ప్రారంభిస్తారని మంత్రి వివరించారు.

# అసెంబ్లీలో ఎప్పుడు పెడతారు?

మొదటిపేజీ తరువాయి..

వివరించారు. దురదృష్టవశాత్తు వివిధ కారణాలతో మేడిగడ్డ బ్యారేజ్ ఒక పిల్లర్ కుంగిందని, వర్షాకాలంలో అకాల వర్షాలు కారణంగా కూలిందని తెలిపారు. కుంగిపోవడానికి డిజైనింగ్ కానీ ఇంజనీరింగ్‌తో ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరుపు న్యాయ వాది స్పష్టం చేశారు. నివేదిక కాపీలను తమకు అందజేయకుండా మీడియాకు అందజేయడంలో దురుద్దేశం ఉందని చెప్పుకొచ్చారు. సాధారణ ప్రజల్లో తమ పరువును అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని తెలిపారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని న్యాయవాది సుందరం తెలిపారు. నోటీసులో సరైన విధానంలో ఇవ్వలేదని వాదించారు. నివేదికను కూడా కేసీఆర్, హరీశ్‌రావుకు అందించలేదని న్యాయవాది సుందరం వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని సుందరం తెలిపారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని అన్నారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. పిటిషనర్లు కేసీఆర్, హరీష్‌రావు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని ఏజీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయట పెట్టారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. మీడియా సమావేశంలో ప్రతి జర్నలిస్టుకు 60 పేజీల నివేదిక అందజేశారని సుందరం తెలిపారు. కోర్టుకి సమర్పించిన కాపీలు సరిగ్గా కనిపించడం లేదని హైకోర్టు అభిప్రాయ పడింది. నివేదిక కాపీలు సరిగ్గా కనిపించేలా ఇస్తే తర్వాత విచారణ చేస్తామని తెలిపింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా ఈరోజే విచారణ కొనసాగించాలని కేసీఆర్ తరుపు న్యాయవాది సుందరం కోరారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా అని ఏజీని హైకోర్టు మూడు ప్రశ్నలు వేసింది. నివేదిక కాపీను పబ్లిక్ డొమైన్‌లో పెట్టారా? పిటిషనర్లకు 8 సెక్షన్ కింద నోటీసులు ఇచ్చారా లేదా..? కమిషన్ నివేదిక ప్రస్తుత పరిస్థితి ఏంటి..? అని హైకోర్టు ప్రశ్నించింది. తాము ఇచ్చిన నోటీస్ 8బీ నోటీస్ అని న్యాయస్థానానికి ఏజీ తెలిపారు. సెక్షన్ మెన్షన్ చేయనంత మాత్రానా అది 8 బి నోటీస్ కాదని అంటే ఎలా అని ప్రశ్నించారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించాల్సిందేనని పట్టుబట్టారు. కిరణ్‌భేడీ కేస్‌కి ఈ కేస్‌కు తేడాలు ఉన్నాయని ఏజీ తెలిపారు. రిపోర్టును తాము ఎక్కడ పబ్లిక్ డొమైన్లో పెట్టలేదని ఏజీ క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీలో చర్చించాకే పబ్లిక్ డొమైన్‌లో పెడతామని స్పష్టం చేశారు. కౌంటర్‌లో మరిన్ని వివరాలు పొందపరుస్తామని వివరించారు. ఈ స్టేజిలో ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయొద్దని హైకోర్టును ఏజీ కోరారు. అసెంబ్లీలో ఈ నివేదికపై చర్చించాక తదుపరి విచారణ చేపట్టాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద కాకుండా ఏ సెక్షన్ కింద నోటీసులిచ్చారు అని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదిక ప్రస్తుతం ఏ దశలో ఉందని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ప్రజాధనాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కమిషన్‌ను ప్రభుత్వం వేసిందని ఏజీ తెలిపారు. కమిషన్ నివేదికను కేబినెట్ సులభంగా అర్థం చేసుకునేలా 60పేజీల నివేదిక రూపొందించారని ఏజీ తెలిపారు. 60పేజీల నివేదిక ఆధారంగా ఘోష్ కమిషన్ నివేదికను కేబినెట్ ఆమోదించిందని ఏజీ వెల్లడించారు. అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేలా కేబినెట్ నిర్ణయం తీసుకుందని ఏజీ వివరించారు. అసెంబ్లీలో చర్చించే వరకు ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టవద్దని ఏజీ సూచించారు. ఈ పిటీషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద నోటీసులివ్వలేదని పిటీషనర్లు తప్పుపట్టడం చెల్లదని ఏజీ పేర్కొన్నారు. అయితే ఈ విచారణ రేపటికి హై హైకోర్టు వాయిదా వేసింది. ఏజీకి మరోసారి హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదికను ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు? అని అడిగింది. ఈ నివేదికపై చర్యలు తీసుకున్నాక అసెంబ్లీలో పెడతారా? అని ప్రశ్నించింది. అసెంబ్లీలో పెట్టాక నివేదికపై చర్యలు తీసుకుంటారా? అని నిలదీసింది. రేపు లేదా సోమవారం సమాచారం తెలుసుకుంటానని ఏజీ తెలిపారు.

## యూరియా.. ఏదయా?

మొదటిపేజీ తరువాయి..

మంది తెలంగాణ రైతులు యూరియా కోసం అల్లాడుతుంటే బీజే పీలు నేతలు మాట్లాడక పోవడం దారుణం.ఎరువుల కొరతపై కేం( దం స్పష్టత ఇవ్వాలి. రెండు నెలలుగా తెలంగాణలోని ఏపల్లె చూసినా రైతుల దయనీయ పరిస్థితి కనిపిస్తున్నది. ఎరువుల కోసం చాంతాడంత లైన్లో ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ నిలబడి రైతులు అవస్థలు పడుతున్నారు. యూరియాకోసం దుకాణాల ముం దు మహిళారైతులు రాత్రంతా పడిగాపులుపడే పరిస్థితికి వచ్చింది.

## ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు పాస్

మొదటిపేజీ తరువాయి..

ఈ బిల్లును రూపొందించారు. అయితే ఈ బిల్లు ద్వారా ఈస్పోర్ట్స్, ఆన్‌లైన్ సోషల్ గేమింగ్‌ను మాత్రం ప్రమోట్ చేస్తున్నారు. విపక్ష సభ్యులు ఇచ్చిన సవరణలను తోసిపుచ్చుతూ.. గురువారం రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు బుధవారం లోక్‌సభలో క్లియరెన్స్ దక్కిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్ మనీ గేమ్స్, బ్యార్ బ్యాంక్స్, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు చెందిన వాణిజ్య ప్రకటనపై కూడా నిషేధం విధించారు. డబ్బులు డిపాజిట్ చేసి ఆన్‌లైన్ మనీ గేమ్స్ ఆడే విషయం తెలిసిందే. గెలిస్తే ఎక్కువ డబ్బులు వస్తాయన్న ఆశతో ఈ క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతోంది.

## కాంగ్రెస్ పార్టీలో విభేదాలు సాధారణం

మొదటిపేజీ తరువాయి..

అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం నివేదికతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమాలు బట్టబయలయ్యాయని మంత్రి సురేఖ విమర్శించారు. నివేదికలో మాజీ సీఎం కేసీఆరే.. ప్రధాన సూత్రధారిగా తేలిందని ఆరోపించారు. నివేదికలో నిజాలు బయటపడ్డ బీఆర్ఎస్ నేతలు ప్రజలకు కళ్ళబుల్లి మాటలు చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, బీజేపీలు రాష్ట్ర ప్రజలకు విష ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. బీజేపీ నుంచి 8 మంది ఎంపీలు ఉన్న కేంద్రం నుంచి యూరియా తేలేకపోయారని విమర్శించారు. తెలంగాణలో మోదీ భజన చేయడంలో ఉన్న శ్రద్ధ వారికి రైతుల మీద లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీపై ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు తమ వైపే ఉన్నారని కొండా సురేఖ స్పష్టం చేశారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఓటు చోరీ ఉద్యమానికి భారీ స్పందన వస్తోందని తెలిపారు. దొంగ ఓట్లతోనే అన్ని రాష్ట్రాల్లో బీజేపీ గెలుస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీకి మొదటి నుంచి తెలంగాణ అంటే ఇష్టం లేదని.. అందుకోసమే రాష్ట్రానికి యూరియా ఇవ్వడం లేదని మండిపడ్డారు. యూరియా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు

మొదటిపేజీ తరువాయి..

పెట్టుబడి పెడితే ఒక్క బస్తా యూరియా మీద దిగుబడి ఆధారపడి ఉంది. కానీ ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడా లేదని మండిపడ్డారు. కెసిఆర్ వేసవిలోనే గోదాముల్లో ఎరువులు నిల్వ చేసి పెట్టేవారు. వ్యవసాయ రంగం పై రెగ్యులర్ రివ్యూ చేస్తూ రైతుల ఇబ్బందులు పడకుండ జాగ్రత్త పడేవాళ్లమని గుర్తు చేశారు. కనీసం సీజన్‌లో నాలుగు సార్లు రివ్యూ జరిగేది రైతులు విత్తనాల కోసం,ఎరువుల కోసం ఇబ్బందులు పడడం దారుణం. గతంలో ధాన్యం కొనుగోళ్లకు రైతులు ఇబ్బంది పడ్డారు. కరెంట్ కోసం ఇబ్బందులు మొదలయ్యాయి. యూరియా కొరత వెనక కొంతమంది మంత్రులు, అధికారులు ఉన్నారని ఆరోపించారు. కమీషన్ల కోసం రైతులను ఇబ్బంది పెడుతున్నారు.ఎరువులను బ్లాక్ మార్కెట్ చేసేందుకు కమీషన్లు తీసుకుంటున్నారని విమర్శించారు. గతంలో నల్లగొండ మంత్రి ధాన్యం కొనుగోళ్లలోను కమీషన్లు తీసుకుని రైతులను గాలికి వదిలేసారు. గతంలో మేము వస్తే అన్ని తెస్తామన్నారు. ఢిల్లీకి 56 సార్లు వెళ్లిన సీఎం కనీసం ఎరువులు తేలేవా? అని ప్రశ్నించారు. పోలీసులతో పహారా, లాఠీఛార్జ్ లతో రైతులను ఇబ్బందులు పెడుతున్నారు. ఢిల్లీకి వెళ్లి కాళ్లు పట్టుకుని పదవులు తెచ్చుకునే కాంగ్రెస్ నేతలకు..రైతులను కాళ్లు పట్టుకునే దుస్థితికి తెచ్చారని ధ్వజమెత్తారు.

## ఉప ఎన్నిక వస్తే ఎదుర్కొంటా : తెల్లం



**భద్రాచలం- నేటి ప్రభాత సూర్య :** తెలంగాణలో పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చేందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సిద్ధమైట్లు తెలుస్తుంది. సుప్రీంకోర్టు తీర్పుపై న్యాయ సలహా తీసుకున్న స్పీకర్.. 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని నిర్ణయించినట్లు- తెలుస్తుంది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు- వేయాలని బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో.. జూలై 25వ తేదీన విచారణ చేసిన న్యాయస్థానం మూడు నెలల్లో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కు సూచించింది. ఇక, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం మరోసారి చర్చనీయాంశం అయింది. తాజాగా, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు ఇస్తారని అంశంపై చర్చ కొనసాగుతుండగా.. ఈ అంశంపై భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ మాట్లాడుతూ.. తనకు ఎటువంటి నోటీసులు రాలేదన్నారు. భద్రాచలంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధంగానే ఉన్నాను.. అటువంటి పరిస్థితి వస్తుందని అనుకోవటం లేదని పేర్కొన్నారు. భద్రాచలం నియోజకవర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఎంతో అభివృద్ధి చేస్తున్నాను అని ఎమ్మెల్యే వెంకట్రావ్ పేర్కొన్నారు.

## రాష్ట్రాల ఆదాయం తగ్గకుండా చూడాలి: భట్టి



**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** రాష్ట్రాల ఆదాయాలు క్షీణించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు నిధుల పంపిణీ వాటా ప్రకారం జరగడం లేదని అన్నారు. ఢిల్లీలో జిఎస్టి సమావేశంలో భట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాల ఆదాయాలు పడిపోకుండా చర్యలు తీసుకోవడం తప్పనిసరి అని సూచించారు. సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల ప్రాజెక్టులు దెబ్బతినే ప్రమాదం జరుగుతుందని తెలియజేశారు. దేశ ఆదాయ వృద్ధిలో రాష్ట్రాల కృషి గణనీయమని, జిఎస్టి రేట్ల సరళీకరణ, పన్ను భారం తగ్గించడం ఆహ్వానించదగినదే అని అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు జాతీయ ఆదాయం తగిన వాటా రావడం లేదని విమర్శించారు. పరిహార సెస్సు కొనసాగించి.. ఆదాయాన్ని పంచాలన్న భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## ఒక్క ఏడాదిలోనే లక్ష ఫిర్యాదులు



**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** భారతీయ రైల్వేలో ప్రయాణికుల సమస్యలు ఇటీవలేకాలంలో సర్వసాధారణమై పోయాయి. రైళ్లలో అందించే ఫుడ్ నాణ్యతకు మొదలు, టాయిలెట్స్‌లో నీళ్ల కొరత వరకూ ఏటా పెద్దసంఖ్యలో ఫిర్యాదులు అందుతుంటాయి. అయితే, రైళ్లలోని టాయిలెట్స్, వాష్ బేసిన్‌లలో నీళ్లు రావట్లేదని 2022-23లో ఏకంగా లక్షకుపైగా ఫిర్యాదులు వచ్చినట్లు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక వెల్లడించింది. అందులో దాదాపు 34 శాతం కేసులు పరిష్కరించినట్లు పేర్కొంది. సుదూరం ప్రయాణించే రైళ్లలో పరిశుభ్రతకు సంబంధించి 2018-19 నుంచి 2022-23 వరకు భారతీయ రైల్వే పనితీరుపై కాగ్ నివేదిక రూపొందించింది. ఇందులో 2022-23 ఏడాదిలోనే రైళ్లలోని టాయిలెట్‌లు, వాష్ బేసిన్‌లలో నీళ్లు లేవట్లేదంటూ దాదాపు 1,00,280 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపింది. అందులో 33,937 కేసులను సకాలంలో పరిష్కరించినట్లు తెలిపింది. నిర్దేశిత స్టేషన్లలో నీరు నింపడంలో వైఫల్యం కారణంగానే ఈ సమస్య తలెత్తుతున్నట్లు కాగ్ తన నివేదికలో వెల్లడించింది. ఇందుకు సంబంధించిన నివేదికను కాగ్ పార్లమెంట్‌కు బుధవారం అందించింది.

## ఇంజనీరింగ్ ఫీజుల పెంపుపై కీలక నిర్ణయం

- **అకౌంట్స్, ప్రమాణాల పరిశీలనకు ఆదేశం**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** ఇంజినీరింగ్, వృత్తి విద్యా కాలేజీల్లో ఫీజుల పెంపుపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కళాశాలలు అందించే అకౌంట్స్‌తో పాటు ఆయా కళాశాల్లో విద్యా ప్రమాణాలను పరిగణన లోకి తీసుకుని మాత్రమే ఫీజులు నిర్ధరించాలని నిర్ణయించింది. ఈమేరకు ఫీజుల పెంపునకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇంజినీరింగ్, వృత్తి విద్యా కళాశాలల్లో విద్యార్థుల హాజరు, ఫేషియల్ రికగ్నేషన్ అమలు, ఆధార్ ఆధారిత ఫీజుల చెల్లింపులు సహా విద్యార్థులను పరిశోధనల వైపు ప్రోత్సహిస్తున్నారా అనే అంశాలను సైతం పరిగణనలోకి తీసుకోనున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. కాలేజీలు నాణ్యమైన విద్య అందిస్తున్నాయా? ఆ కాలేజీల్లో విద్యార్థులకు ప్లేస్ మెంట్స్ ఎలా ఉన్నాయి అనే అంశాలపైనా దృష్టి సారించనుంది. జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్‌లు, ప్రభుత్వ నిబంధనలను ఏమేరకు అమలు చేస్తున్నారనే అంశాలను సైతం పరిశీలించిన తర్వాతే కళాశాలల్లో ఫీజులను నిర్ధరించనున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

## రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- **కాంగ్రెస్‌పై కావాలనే విష ప్రచారం : మంత్రి తుమ్మల**



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని, యూరియా విషయంలో కావాలనే బీఆర్ఎస్, బీజేపీ విష ప్రచారం చేస్తున్నదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. యూరియా సరఫరాపై బీజేపీ అసత్య ప్రచారం మానుకోవాలన్నారు. ఆ పార్టీ అధ్యక్షుడు రాంచందర్‌రావుకు పలుకుబడి ఉంటే కేంద్రం నుంచి యూరియా తెప్పించాలని డిమాండ్ చేశారు. అయితే ఆయనకు అంత పలుకుబడి ఉందని తాను అనుకోవడంలేదని చెప్పారు.దేశవ్యాప్తంగా యూరియా సమస్య ఉన్నదని తెలిపారు. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో భారతదేశం యూరియాను దిగుమతి చేసుకోలేకపోతున్నదని వెల్లడించారు. యూరియాను దాచుకుని తాము ఏం చేసుకుంటామని ప్రశ్నించారు. పదేపదే రాంచందర్ రావు విమర్శలు సరికాదన్నారు. బాధ్యత గల పదవిలో ఉన్నప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. యూరియాపై కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డితో వ్యక్తిగతంగా మాట్లాడాలన్నారు. కేంద్రాన్ని ఒప్పించి రాంచందర్‌రావు యూరియా తెప్పించాలని కోరారు. యూరియా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున చేయాల్సిందంతా చేస్తున్నామన్నారు. కేంద్రం కూడా సహకరించాలని కోరారు. రాష్ట్రానికి ఆగస్టు వాటా యూరియా ఇవ్వాలని చెప్పారు. అత్యవసరాన్ని గుర్తించి యూరియాను త్వరగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. యూరియాను కనీసం చూడని నేతలు కూడా విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. పెద్దపెద్ద మాటలు మాట్లాడి అభాసుపాలుకావొద్దని సూచించారు. తనను విమర్శించే వారు కేంద్రమంత్రి నడ్డాను అడగవచ్చని చెప్పారు. యూరియా సరఫరాపై అన్ని లెక్కలు ఇస్తున్నానని వెల్లడించారు. రాంచందర్‌రావు అంటే తనకు గౌరవం ఉందని, అబద్ధాలు చెప్పి బీజేపీని బాగుచేయాలంటే సాధ్యం కాదన్నారు.

## జాతీయ రహదారిపై ఎమ్మెల్యే అనుచరులు హల్‌చల్

**బెల్లంపల్లి- నేటి ప్రభాత సూర్య :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని కెమికల్ ఏరియా జాతీయ రహదారిపై బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పీఏలు, క్యాడర్ హల్‌చల్ చేశారు. బహిరంగంగా మద్యం సేవిస్తూ డ్యాన్సులు చేస్తూ, చిందులు వేస్తూ కేరింతలు కొట్టారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రభుత్వ పీఏ రామకృష్ణ, డ్రైవర్ మోసిన్, శేఖర్, పీఏ గడ్డం ప్రసాద్, రామకృష్ణ, ఎమ్మెల్యే సన్నిహితుడు రమేష్, యూత్ నాయకుడు శ్యామ్ రోడ్డుపై చిందులు వేశారు. అటువైపుగా వెళ్తున్న వాహన చోదకులు, ప్రజలు భయభ్రాంతులకు గురై ఇబ్బందులు పడ్డారు. నడిరోడ్డుపై మద్యం సేవిస్తూ డ్యాన్సులు చేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం మత్తులో చిందులు వేసిన ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో పెద్ద ఎత్తున వైరల్ అవుతోంది. ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జల్సాలు చేసుకోవాలి కానీ ఇలా బహిరంగంగా చిందులు వేయడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## లొంగిపోయిన మావో అగ్రనేతలు



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** మావోయిస్ట్ అగ్రనేతలు లొంగిపోయారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఎదుట ఇద్దరు సెంట్రల్ కమిటీ మావోయిస్టు సభ్యులు లొంగిపోయారు. మావోయిస్టు సీనియర్ స్టేట్ కమిటీ సభ్యురాలు కాకరాల సునీత సీపీ ఎదుట లొంగిపోయారు. ఆమె తండ్రి, ఒక విప్లవ రచయితల సంఘం నాయకుడిగా పని చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఇందుకు సంబంధించిన వివరాలును సీపీ వెల్లడించారు. వరవరరావు, గద్దర్ లాంటి విప్లవకారులు వారి ఇంటికి వస్తుండటంతో సునీత మావోయిస్టుల సిద్ధాంతాల వైపు మొగ్గు చూపారు. ఆమె 1986లో పీపుల్స్ వార్ పార్టీలో ఉన్నారు. 1986 ఆగస్టులో టీఎల్ఎన్ చలం గౌతమ్ అలియాస్ సుధాకర్‌ను వివాహం చేసుకున్నారు. విజయవాడ, గుంటూరు ప్రాంతాల్లో సెంట్రల్ ఆర్గనైజర్‌గా పనిచేశారు. 1992లో నల్లమల అడవుల్లోకి వెళ్లారు. 2001లో ఏవోబీ ప్రాంతానికి, 2006లో దండకారణ్యానికి బదిలీ అయ్యారు. చెన్నూరి హరీశ్ అలియాస్ రమణ కూడా గురువారం లొంగిపోయారు. ఆయన పదో తరగతి చదువుతున్నప్పుడు ఏటూరునాగారం బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో మావోయిస్టు సిద్ధాంతానికి ఆకర్షితులయ్యారు. 2024లో ఏసీఎంగా పనిచేశారు. వీరిద్దరూ ఎన్నో ఎన్‌కౌంటర్లలో పాల్గొన్నారు. జనజీవన స్రవంతిలో పాల్గొనడం మంచి పరిణామం అని సీపీ తెలిపారు. మావోలు జనజీవితంలోకి రావాలని, హింసను వీడాలని అన్నారు.

## జర్నలిస్టుల భూములపై సుప్రీం తుది తీర్పు



- **గతంలో ఇచ్చిన తీర్పుపై రివ్యూ తిరస్కరణ**

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** తెలంగాణలో హౌసింగ్ సొసైటీలకు సుప్రీంకోర్టులో మరో సారి చుక్కెదురైంది. జిహెచ్ఎంసి పరిధిలో భూకేటాయింపుల్ని రద్దు చేస్తూ 2024లో ఇచ్చిన తీర్పుపై దాఖలైన రివ్యూ పిటిషన్లను సుప్రీం కోర్టు తోసిపుచ్చింది. ఎంపిలు, ఎంఎల్ఏలు, జర్నలిస్టు తదితర సొసైటీల తరఫున ముకుల్ రోహత్గీ, సిద్ధార్థ్ లూథ్రా సహా మొత్తం 8 మంది వాదించారు. 2008లో కేటాయింపులు జరిపి నిర్మాణాలు కూడా చేపట్టారని ఇప్పుడు వేరే చోటు–కు వెళ్లలేరంటూ వాదించారు. కరుణ, దయతో ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగ స్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనాన్ని కోరారు. రూ.8 నుంచి 30 వేల జీతాలుండే జర్నలిస్టుల్ని రూ.2.5 లక్షలు (జీతాలు, అలవెన్సులు) పొందే ఎంపిలు, ఎంఎల్ఏలులు, ఐఏఎస్‌లతో సమానంగా చూస్తున్నారని వాదించారు. జర్నలిస్టులది ప్రత్యేక తరగతి అని, ప్రజాస్వామ్య నాలుగో స్తంభంగా పనిచేస్తారని కోర్టుకు విన్నవించారు. అయినా ధర్మాసనం పట్టించుకోలేదు.

## ఎరువుల సరఫరా బాధ్యత కేంద్రానిదే



- **మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్**

**కరీంనగర్- నేటి ప్రభాత సూర్య :** తెలంగాణ రైతులకు అవసరమైన ఎరువులు సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. యూరియా సరఫరా కోసం ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా, కేంద్రం చుట్టూ తిరిగినా స్పందించకపోవడం దారుణమన్నారు. ఇక్కడున్న కేంద్రమంత్రులు కూడా పట్టించుకోక పోవడం దుర్మార్గమని అన్నారు. రైతుల పట్ల వారికున్న నిబద్ధత ఇదేనా అని ప్రశ్నించారు. కరీంనగర్‌లో ఏర్పాటు– చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా పట్టించుకోవడం లేదు. కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారు. రైతులకు జవాబు చెప్పాల్సిన బాధ్యత బండి సంజయ్‌పై ఉందన్నారు. ఎరువుల విషయంలో రైతుల్లో భయాందోళనలు సృష్టించి భారత రాష్ట్ర సమతి నేతలు రాక్షసానందం పొందుతున్నారు. రైతులకు అవసరమైన ఎరువుల్లో 60 శాతం మాత్రమే కేంద్రం నుంచి వచ్చింది. అందువల్లే కొంత ఇబ్బంది కలుగుతోంది. రాష్ట్రం నుంచి ఏదైనా సమస్య వస్తే బాధ్యత వహించడానికి మేం సిద్ధంగా ఉన్నాం అని పొన్నం ప్రభాకర్ అన్నారు.

## భారత్‌తో వాణిజ్య సంబంధాలు మెరుగుపర్చుకోవాలి



- **అమెరికా రిపబ్లికన్ నేత నిక్కీ హేలీ**

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** భారత్‌తో వాణిజ్య సంబంధాలను మెరుగుపరుచుకోవాలని అమెరికా రిపబ్లికన్ నేత నిక్కీ హేలీ పేర్కొన్నారు. ఇండియాను స్వేచ్ఛాయుత,ప్రజాస్వామ్య భాగస్వామిగా భావించాలని ఆమె అన్నారు. న్యూస్‌వీక్ మ్యాగ్జిన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండియా వస్తువులపై 50శాతం దిగుమతి సుంకాన్ని విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో నిక్కీ హేలీ వ్యాఖ్యలకు ప్రాధానత్య సంతరించుకున్నది. విదేశాంగ విధానంలో ట్రంప్ సర్కారు కొన్ని మార్పులు చేసుకోవాల్సి ఉంటుందని ఆమె అన్నారు. చైనాను అధిగమించే ఉద్దేశంలో.. భారత్‌తో వాణిజ్య రిలేషన్‌ను దెబ్బతీసుకోవద్దు అని ఆమె సూచించారు. రష్యా నుంచి ఇంధనం ఎగుమతి చేసుకుంటుందన్న ఆరోపణపై భారత్‌పై అదనపు సుంకాలు విధించేందుకు ట్రంప్ నిర్ణయించిన విషయం తెలిసిందే. భారత్‌తో వాణిజ్య బంధానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఆ దేశంతో సంబంధాలను పెంచుకోవాలని ఆమె తెలిపారు. ఆసియాలో చైనా ఆధిపత్యాన్ని ఢీకొడుతున్న భారత్‌పై ఆంక్షలు విధించడం వ్యూహాత్మక తప్పిదం అవుతుందని ఆమె అన్నారు. చైనాతో వాణిజ్య బంధాన్ని తెంపుకున్న సమయంలో.. అమెరికాకు ఇండియా కీలకం అవుతుందని హేలీ పేర్కొన్నారు.

## కర్నాటకకు చెందిన కుటుంబం ఆత్మహత్య



**హైదరాబాద్-నేటి ప్రభాతసూర్య :** హైదరాబాద్‌లో దారుణం చోటుచేసుకుంది. మియా పూర్‌లో ఐదుగురు మృతి చెందిన ఘటన కలకలం రేపింది. అనుమానాస్పద స్థితిలో ఉన్న మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా స్థానికులు చెబుతున్నారు. ఆత్మహత్య చేసుకు న్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు విచా రణ చేపట్టారు. మృతులను కర్ణాటక గుల్బర్గా జిల్లా సేడం మండలం రంజోలికి చెందిన లక్ష్మయ్య (60), వెంకట(55), అనిల్ (32), కవిత (24)గా గుర్తించారు. వీరితోపాటు ఓ రెండేళ్ల చిన్నారి కూడా మృతి చెందినట్లు పోలీసులు చెబుతున్నారు. శవాలను స్వాధీనం చేసుకుని పోస్ట్ మార్టమ్‌కు పంపారు

# కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి : మంత్రి శ్రీనివాస్‌రెడ్డి



**ఖమ్మం- నేటి ప్రభాత సూర్య :** కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆయన గురువారం తిరుమలాయపాలెం మండలంలో రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిని ఎక్కడ తగ్గనివ్వకుండా ప్రభుత్వం పని చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ.. ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నేతలు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పుకొచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుభరోసా రూ.10 వేలు ఇస్తే.. తమ ప్రభుత్వం రూ.12 వేల చొప్పున 9 రోజుల్లో 9 వేల కోట్లు ఇచ్చిందని తెలిపారు. పేదలకు గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని, ఈ ప్రభుత్వం 7 లక్షల రేషన్ కార్డులు పంపిణీ చేసిందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతామని పొంగులేటి స్పష్టం చేశారు. పేద విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు అనేక సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో కోళ్ల ఫారాల్లో, రైస్ మిల్లుల్లో హాస్టల్స్ నిర్వహిస్తే.. ఈ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తుందన్నారు. రైతును రాజు చేసే పనిలో.. కాంగ్రెస్ ప్రభుత్వం ముందుటుందని వివరించారు. ధరణిని ఎత్తివేసి, భూభారత్ చట్టాన్ని తీసుకువచ్చి రైతులకు మేలు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం చేసే ప్రతి మంచి కార్యక్రమానికి ప్రజలే అండగా ఉన్నారని పొంగులేటి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో యూరియా కొరతక ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమని పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. కేంద్రం తెలంగాణను నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. యూరియాను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షలు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి గత కొన్ని నెలలుగా కేంద్రాన్ని విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోవడం లేదని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వాన్ని బీజేపీ బద్నాం చేయాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ నేతలు రాష్ట్రంలో రైతులు కష్టాలు పడుతుంటే.. చూస్తున్నారు తప్ప ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. త్వరలోనే రైతులకు యూరియాను సరఫరా చేస్తామని పొంగులేటి స్పష్టం చేశారు.

# తనపై మరిన్ని కుట్రలు

మొదటిపేజీ తరువాయి..



కవిత తెలిపారు. అమెరికా పర్యటనలో ఉన్న కవిత ఈ మేరకు సింగరేణి బొగ్గు గని కార్మికులకు బహిరంగ లేఖ రాశారు. టీ–బీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల చట్టాలకు విరుద్ధంగా పార్టీ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించారన్నారు. రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగింది. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను ఆ పదవి నుంచి సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తొలగించారు. ఆమె స్థానంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కొప్పుల ఈశ్వర్‌ను కేటీ–ఆర్ నియమించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీలో అన్నాచెల్లెళ్ల మధ్య పోరు మరింత తీవ్రంగా మారినట్లు– అయింది. అయితే కల్వకుంట్ల కవిత ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కార్మికులకు గురువారం ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. టీ–బీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా పదేళ్ల పాటు– మీకు సేవ చేసుకునే అవకాశం నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ పదేళ్ల కాలంలో టీ–బీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా ప్రతి కార్మిక కుటుంబంలో ఒక సోదరిగా మీకు సేవలందించాను. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పార్టీ ఆఫీస్‌లో ఈ ఎన్నిక నిర్వహించడం సాంకేతికంగా తప్పా ఒప్పా అనే అంశాలను పక్కన పెడితే రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగినట్టుగా తెలుస్తోన్నది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం తాను పోరాడుతుంటే కొందరు తనపై కుట్రలు పన్నుతున్నారు. అలాంటి కుట్రలతో వ్యక్తిగతంగా తనకు వచ్చే నష్టం ఏమీ లేకపోయినా, కార్మికుల శ్రేయస్సుకు కృషి చేస్తున్న తనను తొలగించి వారి ఐక్యతను దెబ్బతీయడమే కొందరి లక్ష్యంగా కనిపిస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే సంస్థలో డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చే పద్ధతిని పక్కన పెడితే గౌరవ కేసీఆర్ గారిని ఒప్పించి తిరిగి డిపెండెంట్ ఉద్యోగాలను కారుణ్య నియామకాల పేరుతో పునరుద్ధరించేలా చేశాను. పార్టీ రజతోత్సవ సభలో పార్టీ అధినేత కేసీఆర్ ప్రసంగంపై వివిధ వర్గాల ప్రజలు వ్యక్తం చేసిన అభిప్రాయాలను తాను లేఖ రూపంలో తెలియజేశాను. తన తండ్రిగారైన కేసీఆర్ కి తాను గతంలోనూ ఇలాంటివి ఎన్నో లేఖలు రాశాను. తాను గతంలో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు కేసీఆర్ గారికి రాసిన ఆ లేఖను లీక్ చేశారు. ఆ లేఖను లీక్ చేసి తనపై కుట్రలకు పాల్పడుతున్న వారు ఎవరో బయట పెట్టాలని తాను కోరాను. పార్టీలో జరుగుతోన్న వ్యవహారాలను తాను ప్రశ్నించడమే తప్పు అన్నట్టుగా తనపై కక్షగట్టారు. ప్రతి కార్మిక కుటుంబంలో సభ్యురాలిగా ఎల్లవేళలా నేను మీ వెన్నంటే ఉంటానని మాట ఇస్తున్నానని కవిత తన లేఖలో పేర్కొన్నారు.

# సభ సర్‌పోయింది!

మొదటిపేజీ తరువాయి..



ప్రక్రియ ద్వారా పెద్ద ఎత్తున ఓట్లచోరీ జరిగిందని, దీనిపై ముందుగా చర్చ జరగాల్సిందే నని కాంగ్రెస్ సారథ్యంలో ఆప్ మినహా ఇతర పార్టీలు ఒక్కటిగా నిలిచి పట్టుపట్టాయి. అయితే ఎన్నికల సంఘం వ్యవస్థాగత అంశం. పైగా దీనిపై విచారణ ఇప్పుడు కోర్టు పరిధిలో ఉంది కాబట్టి ప్రస్తావన కుదరదని ప్రభుత్వం స్పష్టం చేయడంతో ఉభయ సభలు దాదాపుగా ప్రతి రోజు వాయిదా పడుతూ వచ్చాయి. సభ్యుల నినాదాలు, పరస్పర ఆరోపణల నడుమ చివరికి వాకౌట్ల మధ్యనే ప్రభుత్వం 14 బిల్లులను ప్రవేశపెట్టింది. వీటిలో 12 బిల్లులకు ఆమోదం దక్కింది. అత్యంత కీలమైన బిల్లులు కూడా ఆమోదం పొందాయి. దేశంలో ఆన్‌లైన్ గేమ్స్, సంబంధిత యాప్స్‌పై నిషేధ బిల్లు , సముద్ర జలాల రవాణా సంబంధిత బిల్లు ఆమోదం పొందాయి. రెండు సభలలోనూ సర్ ఎటువంటి చర్చకు వీలులేకుండా అజెండాలకు అడ్డం పడింది. గురువారం చివరి రోజున ఉదయం 11 గంటలకు ముందుగా లోక్‌సభ ఓ సారి సర్ అంశంపైనే వాయిదా పడింది. తరువాత 12 గంటకు కూడా ఇదే పరిస్థితి సాగింది. మధ్యాహ్నం తరువాత స్పీకర్ ఓం బిర్లా లాంఛనపూర్వకంగా ఈ సెషన్ ముగింపు ప్రసంగం చేసి తరువాత సభ నిరవధిక వాయిదా విషయాన్ని ప్రకటించారు. ఇక ఎగువసభ రాజ్యసభ కూడా చివరి రోజున కూడా సర్ వివాదంపై గందరగోళం నడుమ నిరవధికంగా వాయిదా పడింది. సభలో అంతకు ముందు గందరగోళం నడుమ ఎటు–వంటి చర్చ లేకుండానే ఆన్‌లైన్ గేమ్స్ నిషేధం బిల్లు ఆమోదం పొందింది. పలు కీలక విషయాలపై చర్చకు వీల్లేకుండా పోయిందని ఇది బాధాకరం అని రాజ్యసభ ఉపాధ్యక్షులు హరివంశ్ ఆవేదన వ్యక్తం చేశారు. సభ ఈ విధంగా సాగినందుకు బాధపడుతూ నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు– తెలిపారు. అయితే విపక్షాల తీరును స్పీకర్ ఓంబిర్లా తప్పు పట్టారు. చర్చలకు అవకాశం లేకుండా గందరగోళం సృష్టించే ప్రయత్నం చేశారని అన్నారు.



## మూసీ సుందరీకరణ పేరుతో దోపిడీ

**మరోమారు రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకోవడానికి సిద్ధమవుతోందని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు మండిపడ్డారు. నాడు కేసీఆర్ ప్రభుత్వం మూసీ అభివృద్ధి కోసం అన్ని ఏర్పాట్లు చేసి మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను భారీగా పెంచి దోపిడీకి తెరలేపిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా గోదావరి నీటిని హైదరాబాద్‌కు దగ్గరలోని కొండపోచమ్మ సాగర్‌కు గత ప్రభుత్వం తీసుకొచ్చిందన్న ఆయన.. అక్కడి నుంచి గండిపేట చెరువుకు తరలించడానికి 2022లోనే రూ.1,100కోట్లతో ఆమోదం తెలిపినట్టు గుర్తు చేశారు. మూసీలోకి చేరే 2000 ఎంఎల్డీ మురుగునీటి శుద్ధి కోసం 36 ఎస్టీపీల నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేసినట్లు తెలిపారు. నాగోల్ ప్రాంతంలో ఐదు కిలోమీటర్ల మేర సుందరీకరణ పనులు పూర్తి చేయడంతో పాటు ఉప్పల్ భగాయత్‌లో శిల్పారామాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు.

## భారత్‌లో పెట్టుబడులు పెట్టండి : జైశంకర్

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని రష్యా కంపెనీలకు భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ ఆహ్వానం పలికారు. తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరుచుకోవాలన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని.. లేదంటే అధిక పన్నులు విధిస్తామని భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు దిగుతున్న నేపథ్యంలో జయశంకర్ రష్యా పర్యటన కొనసాగుతోంది. రష్యాలో పర్యటిస్తున్న జైశంకర్.. రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్‌తో భేటీ అయ్యారు. వాణిజ్యం, ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక అంశాలపై చర్చలు జరిపారు. భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు రష్యా, భారత్‌లు కొత్త మార్గాలు అన్వేషించాలని ఈ సందర్భంగా జయశంకర్ పిలుపునిచ్చారు.

## వర్షాలతో దెబ్బతిన్న రోడ్ల వివరాలతో నివేదిక

**అధికారులతో సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి ఆదేశం**



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** ఇటీవల కురిసిన భారీ వర్షాలు,వరదల వల్ల ఆర్ అండ్ బి శాఖ పరిధిలోని దెబ్బతిన్న రోడ్ల వివరాలపై నివేదిక రూపొందించాలని అధికారులను మంత్రి కోమటిరెడ్డి ఆదేశించారు. రోడ్ బ్రీచెస్ సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేట్ రోడ్స్, పంచాయితీ రోడ్స్,పలు కల్వర్టులు,మైనర్ బ్రిడ్జిల స్థితిగతుల వివరాలు అడిగిన మంత్రి వాటి లైఫ్ టైమ్ నమోదు చేయాలని సూచించారు. పూర్తి శిథిలావస్థకు చేరిన వాటి స్థానంలో కొత్తగా నిర్మించేందుకు ప్రపోజల్స్ తయారు చేయాలన్నారు. సుమారు 1000 కోట్ల వరకు ఆర్ అండ్ బి శాఖ రోడ్లు దెబ్బతిన్నాయని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో గురువారం నాడు ఆర్ అండ్ బి శాఖ పై రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు,ప్రభుత్వ స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్,ఈఎన్సి జయ భారతి,సి.ఈ రాజేశ్వర్ రెడ్డి,ఎస్.ఈ ధర్మారెడ్డి పలువురు ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు. అతి కొద్ది రోజుల్లోనే హ్యామ్ విధానం ద్వారా మెరుగైన,నాణ్యమైన రోడ్లు వేసుకోబోతున్నామని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకొని, ఈ సీజన్ వర్షాలు తగ్గుముఖం పెట్టగానే పనులు ప్రారంభించేందుకు ప్రభుత్వం పూర్తి ప్రణాళిక బద్ధంగా వెళ్తుందని చెప్పారు. కేంద్రం నుండి క్లియరెన్స్ రావాల్సిన ప్రాజెక్ట్స్ పై ఆరా తీసిన మంత్రి వాటిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. తాను ఇప్పటికే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో కేంద్ర పరిధిలోని ప్రాజెక్ట్స్ పై మాట్లాడానని, రాష్ట్ర ప్రభుత్వం తరుపున విజ్ఞప్తులు కూడా ఇచ్చామని వాటిపై ఆయన సానుకూలంగా స్పందించారని మంత్రి గుర్తు చేశారు. ఖానాపూర్ నుండి బెల్లాం,ఉట్నూర్ నుండి గుడి అత్నూర్ రోడ్ మార్గం పై మంత్రికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు వినతి పత్రం ఇచ్చారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి పై సానుకూలంగా స్పందించారు.




## విశ్వంభర గ్లింప్స్ విడుదల

**హైదరాబాద్ - నేటి ప్రభాత సూర్య :** చిరంజీవి కథానాయకుడిగా వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర'. తాజాగా ఈ సినిమా గ్లింప్స్‌ను చిత్రబృందం విడుదల చేసింది. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. చిరంజీవి సరసన త్రిష, ఆషికా రంగనాథ్ నటించారు. కునాల్ కపూర్ ముఖ్య భూమిక పోషించారు. బాలీవుడ్ తార మౌనిరాయ్ ప్రత్యేక గీతంలో మెరవనున్నారు. రానుంది. ఆగస్ట్ 22 మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా 'విశ్వంభర' మెగా బ్లాస్ట్ గ్లింప్స్‌ను గురువారం సాయంత్రం విడుదల చేశారు.

# సంపాదకీయం

## బీహార్ ఓట్ల తొలగింపు ఒక్కటే సమస్యా?

కొత్త పార్లమెంట్ భవనం అందుబాటులోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తోంది. కొత్త భవనంలో పాత విధానాలతోనే కార్యక్రమాలు సాగాయి. సరైన చర్చలకు ఆస్కారం కలగడం లేదు. వానాకాలం సమావేశాలు కూడా యథాలాపంగా సాగాయి. బీహార్ ఓట్ల గొడవతో విపక్షాలు సమస్యలపై చర్చకు పూనుకోలేదు. రాజకీయంగా లబ్ధి పొందే క్రమంలో దీనిపై రగడ చేస్తూనే ఉన్నారు. ఇకపోతే రాజకీయ నాయకుల నేరచరిత్రకు సంబంధించిన బిల్లు బుధవారం పార్లమెంట్ ముందుకు వచ్చింది. పదవిలో ఉంటూ ఏదైనా నేరాల్లో ఇరుక్కుని జైలు పాలయితే ఎంతటి పదవిలో ఉన్నా, అది ఉద్వాసన జరిగేలా ఓ చట్టం తీసుకుని వచ్చారు. ఇది అందరికీ సంబంధించినదే. కానీ విపక్షాలు దీనిని కూడా తప్పు పట్టాయి. అంటే రాజకీయ నేతలు నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అన్నది అర్థంకావడం లేదు. చట్టం ఎవరికైనా ఒక్కటే. దీనిపై చర్చించడంలో విపక్షాలు విఫలం అయ్యాయి. బీహార్ ఒక్కటే దేశ సమస్య కాదు. అందుకే గత జూలై 21న సమావేశాలు ప్రారంభం కాగా ఇప్పుడి వరకు పెద్దగా చర్చలు సాగలేదు. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలు వారికి కానరావడం లేదు. ప్రధాన సమస్యలపైనా చర్చ చేయలేదు.

ఓ రకంగా చెప్పాలంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టాక చరిత్ర సృష్టించే నిర్ణయాలు తీసుకుంటుందని ఆశించారు. కానీ అలాంటిదేమీ కనిపించలేదు. మూడోదఫాలో మరింత సమర్థంగా, మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్న మోడీ వచనాలు ఎక్కడా ప్రతిఫలించడంలేదు. దేశంలో అభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాలు సాగుతున్నాయన్న నమ్మకం కలిగించలేకపోయారు. ప్రజల సమస్యలను విస్తృతంగా చర్చించాలి. ఇందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వడం ద్వారా సమస్యలపై చర్చ జరిపి ఉంటే బాగుండేది. దేశంలో ప్రస్తుత రాజకీయ వ్యవస్థ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పటిష్టమైన ఎన్నికల విధానం కూడా అవసరం ఉంది. ఇవన్నీ చర్చించడం ద్వారా నవ భారతానికి శ్రీకారం చుట్టాలి. 370 ఆర్టికల్‌ను రద్ద చేయడం లాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న మోడీ ప్రభుత్వానికి ఈ నిర్ణయాలు ఏమంత పెద్దవి కాక పోవచ్చు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా ఆదర్శ రాజకీయాలకు శ్రీకారం చుట్టాలి. విపక్షాలు కూడా ఉపన్యాసాలకు, రాజకీయ వ్యాఖ్యలకు అలవాటు పడ్డారు. కేవలం బీహార్‌పై వాయిదా తీర్మానం చర్చించాలన్న ధోరణిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మరచారు. అందువల్ల సమస్యలను గుర్తించి చర్చించాలన్న ఆలోచన లేకుండా సాగుతున్నారు. దీనిపై గందరగోళం సృష్టించడం ద్వారా తాము విజయం సాధించామని భావిస్తున్నారు.

అధికారం యావలో కాంగ్రెస్ ఇలాంటి చెత్త నిర్ణయాలు సాగిస్తోంది. బీహార్ వ్యవహారం బీహార్లో చర్చించాలి. అక్కడే తేల్చుకోవాలి. లేదా ప్రశ్న రూపంలో పార్లమెంటులో చర్చకు రావాలి. ఇకపోతే దేశహితం కోసం మరిన్ని కఠిన చట్టాలను రూపొందించాలి. చర్చల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. ఎన్నికల్లో అక్రమాలు నిరోధించేలా నిర్ణయాలు రావాలి. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలి. వారు అప్పుల్లో కూరుకుపోకుండా బతికేలా నిర్ణయాలు ఉండాలి. కానీ అలాంటి ప్రయత్నాలు కానరావడం లేదు. అలాగే పార్లమెంట్ సీట్ల సంఖ్యను పెంచడం... గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం కూడా అత్యావశ్యకమే. గవర్నర్ వ్యవస్థ ఈ మధ్యకాలంలో రాజకీయాంగా దుమారం రేపుతోంది. అలాగే ఖజానాపైనా భారీగా భారం పడుతోంది. గవర్నర్ వ్యవస్థలేని రాజ్యాలను నడుపుకోవాల్సి ఉంది. అలాగే ఎప్పుడో 50 ఏళ్ల క్రితం ఉన్న జనాభాకు అనుగుణంగా పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. 542 సీట్లతోనే కొనసాగిస్తున్నాం. ఈ క్రమంలో లోక్‌సభ, రాజ్యసభలతో పాటు, అసెంబ్లీల్లో సీట్ల సంఖ్య పెరగాల్సి ఉంది. వాటిని ప్రస్తుత జనాభాకు అనుగుణంగా పెంచుకోవాల్సిందే. కనీసం వేయి సీట్లు ఉంటేనే ఇప్పుడున్న జనాభాకు తగిన ప్రాతినిధ్యం దక్కదు. 140కోట్లు ఉన్న జనాభాకు అనగుణంగా పార్లమెంట్ సీట్లను పెంచుకోవాలి. అలాగే దేశానికి అనవసర వ్యవస్థగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి. పంచాయితీల్లో ఎంపిటిసిలు, జడ్పీటీసిల వ్యవస్థను ఎత్తేయాలి. పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను దేశ, రాష్ట్రాల జనాభాకు అనుగుణంగా పునర్వ్యవస్థీకరణ జరగాలి. ఒకేదేశం, ఒకే చట్టం కోసం కసరత్తు జరుగుతున్న వేళ ఇలాంటి కీలక నిర్ణయాలు కూడా జరగాలి. ఇలాంటి అంశాలపై పార్లమెంటులో చర్చించివుంటే బాగుండేది. ఇకపోతే ఎపిలో కాకినాడను ఆనుకుని ఉన్న యానాంను పాండిచ్చేరిలో కాకుండా ఎపిలో విలీనం చేయడంపై ఇంతవరకు ఏ ఒక్కరూ ఎక్కడా ప్రస్తావించడం లేదు. దీంతో ప్రజలకు కూడా పాలనా కేంద్రం దగ్గర కాగలదు. దీనిపై పాలకులు ఎందుకనో డిమాండ్ చేయడం లేదు.

ఇలాంటి వాటిని చర్చిస్తే మంచిది. ఇందుకోసం పార్లమెంటులో చర్చించాలి. వ్యవస్థల ద్వారా మేలు జరగాలి. ఉపయోగం కలగాలి. అంతేకానీ గుదిబండగా మారరాదు. అలాగే ఆర్థిక భారంగా కూడా మారరాదు. ఇప్పుడు ఎన్నికల సంస్కరణలతో పాటు రాజకీయ వ్యవస్థల పైనా విచారణ జరగాలి. గవర్నర్లు బిల్లుల తొక్కి పెట్టడంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి వాటిని కూడా చర్చించాలి. అమిత్ షా ప్రవేశ పెట్టిన బిల్లులపైనా విపక్షాలు చర్చించాలి. తప్పులుంటే నిలదీయాలి. అంతేగాని గుడ్డిగా వ్యతిరేకించడం తగదు. అప్పుడే పార్లమెంట్ ఔన్నత్యం నిలుస్తుంది. అంతేగానీ తమకు అనుకూలంగా లని విషయాలపై అల్లరి చేయడం ద్వారా ప్రజలను అవమానపర్చరాదు.



## అదుపులోకి రాని బంగారం ధరలు

### యధావిధిగా ధరల దోబూచులాట

**న్యూఢిల్లీ :** దేశంలో బంగారం ధరలు దూసుకుపోతున్నాయి. పెరిగేప్పుడు తారాజువ్వలా పెరుగతూ..తగ్గినప్పుడు తాబేలు నడకలా తగ్గుతున్నాయి. మొత్తంగా ట్యాక్స్ తగ్గినప్పుడు అమాంతంగా తగ్గినట్లు తగ్గినా పెరుగుదల మాత్రం ఆగడం లేదు. దీంతో బంగారం సామాన్యులకు అందుబాటులో లేదనే చెప్పాలి. ఇప్పటికే 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. లక్ష దాటేసింది. అయితే గతకొన్ని రోజుల క్రితం తులం బంగారం ధర ఏకంగా రూ. 92-94 వేలమార్క్‌కు చేరువై దడ పుట్టిచ్చిన విషయం తెలిసిందే. ఒకానొక సమయంలో తులం బంగారం ధర రూ. లక్ష దాటడం ఖాయం అంటూ వార్తలు కూడా వచ్చాయి. అవే ఇప్పుడు నిజం అయ్యాయి. గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం, ప్రస్తుతం దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,140గా ఉంది. 22 క్యారెట్‌ల 10 గ్రాముల బంగారం ధర రూ. 91,790గా ఉంది. ఇక కిలో వెండి ధర రూ.1,14,900కు చేరుకుంది. 10 గ్రాముల ప్లాటినం ధర కూడా స్వల్పంగా తగ్గి రూ.37,220కు చేరుకుంది.

# యూరియాపై ఎందుకీ దోబూచులాట



- వ్యవసాయ విధానంపై స్పష్టత ఏదీ
- సేంద్రియ వ్యవసాయం చర్యలేవీ

**హైదరాబాద్ - నేటి ప్రభాత సూర్య :** యూరియా కోసం రైతులు రోడ్డెక్కుతుంటే ప్రభుత్వం బాధ్యతాయుత ప్రకటన చేయడం లేదు. లేఖలు రాసినా స్పందించడం లేదు. ఇదేదో తమకు సంబంధించిన వ్యవహారం కాదన్న విధంగా మౌనంగా ఉన్నారు. తెలంగాణలో ఇటీవలి వరకు బిజెపి నేతలు ఎదురుదాడి చేశారు. తగినంతగా యూరియా సరఫరా చేసినా బ్లాక్ మార్కెట్‌కు తరలించారని విమర్శలు చేశారు. ఇంతగా బాధ్యతారహితంగా ప్రకటన చేయడం ఎంతవరకు సమంజసం. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. రాష్ట్రంలో ఎరువుల కొరత పాపం ముమ్మాటికీ రాష్ట్రంలోని కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీలదే. ఎరువులను కొందరు కాంగ్రెస్ నాయకులు బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటున్నారన్న ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలి. 70 లక్షల మంది తెలంగాణ రైతులు యూరియా కోసం అల్లాడుతుంటే బీజేపీలు నేతలు మాట్లాడక పోవడం దారుణం. ఎరువుల కొరతపై కేంద్రం స్పష్టత ఇవ్వాలి. రెండు నెలలుగా తెలంగాణలోని ఏపల్లె చూసినా రైతుల దయనీయ పరిస్థితి కనిపిస్తున్నది. ఎరువుల కోసం చాంతాడంత లైన్లో ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ నిలబడి రైతులు అవస్థలు పడుతున్నారు. యూరియా కోసం దుకాణాల ముందు మహిళా రైతులు రాత్రంతా పడిగాపులు పడే పరిస్థితికి వచ్చింది. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణమాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. కేవలం యూరియా కొరతతోనే అన్నదాతలు పడిగాపులు పడుతుంటే ఎందుకు ఇంత నిర్లక్ష్యమో తెలియాలి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలక పక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. వ్యవసాయరంగంలో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం వచ్చింది. పంటల ఎగుమతులు లక్ష్యంగావ్యవసాయం మారాలి. సేంద్రియం వైపు సాగు మళ్లకుంటే ప్రజలు మరింతగా అనారోగ్యం పాలు కాగలరని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు మారాల్సి ఉంది. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంట పండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. మనరైతులనే ప్రోత్సహించి పంటల దిగుబడి పెంచుకోవాలి. పెరిగిన ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేలా విధానాలు రూపొందించాలి. రైతులను కాపడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. కరువులు వచ్చినా, వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బతుకు నీడ్చలేక, అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకే సరిపోతుంది. ప్రతి ఎకరాకు కౌలు 10 వేల నుంచి 25 వేల రూపాయల వరకు భూమి యజమానులకు చెల్లించవలసి వస్తుంది. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం మంచిగా అయినప్పటికీ ధరలు రాక నష్టపోతున్నారు. వర్షాలు లేని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్ట పోతున్నారు. కాలం అయినా గాని, కరువు అయినా గాని రైతుకు మిగిలేది అప్పులే. మార్కెట్‌లో రైతును దోచుకునే శక్తులు నిరాటంకంగా విజృంభి స్తూనే ఉన్నాయి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. చాలామంది రైతులు, కౌలుదారులు బ్యాంకు రుణాలు పొందలేక పోతున్నారు, వడ్డీ వ్యాపారస్థుల దగ్గర అప్పు తీసుకుంటే తడిసి మోపెడవుతుంది. ఈ సమస్యలను అధిగమించి రైతుకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు రుణామాఫీ ప్రకటించి మొక్కుబడి తీర్చుకుం టున్నారు. సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహకాలు పెంచాలి.

# ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సదర్శన్ రెడ్డి నామినేషన్


కార్యక్రమంలో పాల్గొన్న సోనియా, ఖర్గే

**న్యూఢిల్లీ - నేటి ప్రభాత సూర్య :** విపక్ష ఇండియాకూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ.సుదర్శన్‌రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లి కార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ సహా పలువురు ఇండియా కూటమి నేతలు హాజరయ్యారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి నామినేషన్‌ను బలపరుస్తూ సోనియా సహా 20మంది ఎంపీలు సంతకాలు చేశారు. మరోవైపు అధికార ఎన్డీఏ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ బుధవారం నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ పలువురు కేంద్ర మంత్రుల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ ఏర్పడిన ఉపరాష్ట్రపతి పదవికి సెప్టెంబర్ 9న ఎన్నిక జరగనుంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛన ప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యాబలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకా శాలే ఎక్కువగా ఉన్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నికలో తమ ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పేరును విపక్ష ఇండియా కూటమి ప్రక టించడంతో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏలో ముఖ్యంగా దక్షిణాది భాగస్వామ్య పక్షాలలో ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని, దేశంలోని ప్రముఖ న్యాయకోవిదుడిని తమ ఉమ్మడి అభ్యర్థిగా ఇండియా కూట మి ప్రకటించి తాము ఈ ఎన్నికల్లో లాంఛనంగా పోటీ చేయడం లేద న్న సందేశాన్ని ఎన్‌డీఏకి బలంగా పంపించాయి. లోక్‌సభ, రాజ్యస భలో అధికార ఎన్‌డీఏ కూటమికి అనుకూలంగా సంఖ్యాబలం స్పష్టంగా కనపడుతున్నప్పటికీ వ్యూహాత్మ కంగా తాము ఎంపిక చేసిన అభ్య ర్థితో కొన్ని రాజకీయ పార్టీలు పున రాలోచనలో పడే అవకాశం లేక పోలేదని ఇండియా కూటమి అంచనా వేస్తోంది. ఇది సైద్ధాంతక సమరమని డీఎంకే ఎంపీ కనిమొళి అభివర్ణించారు. ఆర్‌ఎస్‌ఎస్ నేప థ్యం ఉన్న వ్యక్తికి వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని గౌర వించే అభ్యర్థిని తాము ఉమ్మడిగా ఎంపికచేశామని ఆమె పేర్కొన్నారు. అయితే తమిళనాడులోని కోయంబత్తూరు నుంచి రెండుసార్లు ఎంపీగా పనిచేసిన సీపీ రాధాకృష్ణన్‌ని తమ అభ్యర్థిగా ఎన్‌డీఏ నామినేట్ చేసి ఎంకే స్టాలిన్ నాయకత్వంలోని డీఎంకేలో గందరగోళాన్ని సృష్టించేందుకు ప్రయత్నించింది. తమిళనాడులో తమిళుల ఆత్మగౌరవం అన్నదిచాలా భావో ద్వేగాలతో ముడిపడినఅంశం కావ డంతో స్థానిక సెంటిమెంటుకు, జాతీయ రాజకీయ లెక్కలకు మధ్య గీత గీయాల్సిన పరిస్థితి డీఎంకేకి ఏర్పడింది. విపక్షాల ఉమ్మడి అభ్యర్థికే తమ మద్దతని ప్రక టించిన డీఎంకే తమ నిర్ణయాన్ని రాజకీ యంగా నిర్వచించాలే తప్ప భాషా పరంగా లేక ప్రాంతీయ ఆత్మగౌరవంతోనో చూడకూడని పేర్కొంది. నలుగురు రాజ్యసభ సభ్యులున్న బీఆర్‌ఎస్ ఉప రాష్ట్రపతి అభ్యర్థిపై తన వైఖరిని ఇంకా నిర్ణయించలేదు. ఈ ఎన్నికలో ఎవరికి మద్దతు ఇవ్వాలన్న అంశంపై పార్టీ అధ్య క్షుడు కే.చంద్రశేఖర్‌రావు నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఇక వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైఎస్‌ఆర్‌సీపీ తాను ఎన్‌డీఏ అభ్యర్థికే మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది. తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలన్న ఇండియా కూటమి అభ్యర్థనను ఆపార్టీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి తిరస్కరించారు. తాము ఎన్‌డీఏ అభ్యర్థికే మద్దతు ఇవ్వనున్నట్లు తెలిపారు. రాజ్‌నాథ్ సింగ్ తమను సంప్రదించారని, ఎన్‌డీఏ అభ్యర్థికి మద్దతు ఇస్తామని ఆయనకు మాట ఇచ్చామని సు బ్బారెడ్డి చెప్పారు. ఒడిశాకు చెందిన బిజూ జనతా దళ్ (బీజేడీ)ఉప రాష్ట్రపతి ఎన్నికలలో తమవైఖరిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. మద్దతు కోసం నవీన్ పట్నాయక్ పార్టీని ఇండియా కూటమి ఇప్పటి వరకు సంప్రదించలేదని సంబం ధిత వర్గాలు తెలిపాయి.

# నిగ్రహం కోల్పోతున్న నేతలు

**న్యూఢిల్లీ - నేటి ప్రభాత సూర్య :** రాజకీయాల్లో విమర్శలు సహజమే. కానీ దానికోసం ఉపయోగిస్తున్న భాషే జుగుప్స కలిగిస్తోంది. నేతలు హుందాగా మాట్లాడాలి. హుందాగా వ్యవహరించాలి. మాటతీరు మనిషి హుందాతనం పెంచుతుంది. అవతలి వ్యక్తిపై ఎంతటి కసి ఉన్నా, వ్యతిరేకత ఉన్నా భాషతో జాగ్రత్తా ఉండాలి. మాట్లాడేప్పుడు నిగ్రహంతో మాట్లాడాలి. ఏదిపడితే అది మాట్లాడడం సరికాదు. భాషను పరిమితి మేరకు ఉపయోగించాలి. మరీ ముఖ్యంగా అధికారంలో ఉన్నప్పుడు కొంత నిగ్రహంగా మాట్లాడాలి. ఎన్నికల సమయంలో ప్రచారం కోసం భాషను ఇష్టానుసారం ఉపయోగిస్తున్నారు. వాడరాని పదాలన్నీ వాడేస్తున్నారు. సరే ఎన్నికల ప్రసంగం కాబట్టి వదిలేద్దామని అనుకుంటే..నిత్య జీవితంలో కూడా పత్రికల్లో వాడని భాషను వాడుతున్నారు. ఇష్టానుసారం మాటలు తూలుతున్నారు. అధికారంలో ఉన్నా..విపక్షంలో ఉన్నా నేతలు తమ మాటల్లో అడ్డమైన తిట్లు, బూతులు, ఇతరత్రా వాడకూడని పదాలు దొర్లకుండా చూసుకోవాలి. ఎదుటివారి మీదఎంతగా కోపం ఉన్నా..అందుకు అనుగుణంగానే భాషను ఉపయోగించాలి. ఈ విషయంలో దివంగత వాజ్‌పేయ్ ప్రసంగాలు ఆదర్శంగా తీసుకోవాలి. ఆయన ఎప్పుడూ పరుషంగా మాట్లాడిన సందర్భాలు లేవు. విమర్శలను కూడా సుతిమెత్తగా చేసేవారు. ఒకవేళ ఎవరైనా తనపై విరుచుకు పడ్డా..ఆయన అంతకు మించిన సంయమనంతో సమాధానం చెప్పేవారు. ఒకవేళ పరుష పదజాలంతో ఎవరైనా దూషిస్తే..మీకు ఇది ఉచితం కాదని సున్నితంగా హెచ్చరిక చేసేవారు. భాష విషయంలో ఈ మధ్య కెటిఆర్, జగన్ పోటీపడి విమర్శలు చేస్తున్నారు. పలు సందర్భాల్లో సిఎం రేవంత్ రెడ్డి కూడా కట్టుతప్పుతున్నారు. సిఎంగా ఆయనకు ఇది ఉచితం కాదు. మంత్రిగా, సిఎంగా చేసిన కెటిఆర్, జగన్‌లకుకూడా ఇది సరికాదు. మహిళానేత రోజా కూడా ఇలాగే మాట్లాడుతుంటారు. తాము పదవుల్లో ఉన్నా లేకున్నా జ్ఞానం లేకుండా మాట్లాడరాదు. ఇలాంటివి ప్రజలు గుర్తిస్తారు. అలాగే హర్షించరని కూడా గుర్తించాలి. తెలంగాణ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటోంది.


విమర్శల్లో బజారు భాష తగదు

ఇంకా వాటిని కాంగ్రెస్ గుర్తించనే లేదు. వాటిపైన దృష్టిని కాస్తా ఇప్పుడు విమర్శల మీదకు మరల్చారు. ఎదుటి వారితో సై అంటే సై అనేలా మాటల తూటాలు పేలుతున్నారు. రాజకీయ నాయకులు భాష వాడేప్పుడు నోరు జారరాదని మాజీ ఉపరాష్ట్రపతి వెక్కయ్యనాయుడు పదేపదే హెచ్చరిస్తున్నారు. ఆయన మాటలు మననంలోకి తీసుకోవాలి. రాజకీయాల్లో బజారు భాష రాకుండా చూస్తే మంచిది.

నేటి ప్రభాత
సూర్య
తెలుగు దిన పత్రిక



## భూ సమస్యలను పరిష్కరించండి

-పెరుమండ్ల అంజయ్య

-సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

-రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి



యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 21)
ఫార్మాసిటీ నాలుగు గ్రామాల 800 పట్టా రైతుల భూమి వారి అంగీకారం లేకుండా 2500 ఎకరాల భూమి తీసుకుని నిషేధిత జాబితాలో పెట్టి రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఎమ్మెల్యే పర్యటనలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పెరుమండ్ల అంజయ్య, రైతులు ఎమ్మెల్యే రంగారెడ్డికి వినతి పత్రం అందించారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫార్మా రైతులకు న్యాయం చేయాలని కోరారు. భూములు కోల్పోయిన రైతులకు ప్లాట్ పంపిన కార్యక్రమం నిర్వహించలేదని తెలిపారు. వారికి న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి మడ్డి సురేష్, గోవర్ధన్, సంజీవ, చెన్నయ్య, కుమార్, ఏ అంజయ్య, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీరప్ప మహంకాళి బోనాలు



తుర్కయజల్-నేటి ప్రభాత సూర్య:
తుర్కయజల్ పురపాలక సంఘం పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామం లో బీరప్ప మహంకాళి బోనాలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు బోనాలు ఎత్తుకొని బీరప్ప స్వామికి నైవేద్యం సమర్పించారు. దారిపొడవునా పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు అలరించాయి.ఈ కార్యక్రమం లో పెద్ద కుర్మ గొరిగె భాషయ్య, శ్రీ బీరప్ప గుడి చైర్మన్ కొంద్రు జంగయ్య,సభ్యులు, తుర్కయంజాల్ సొసైటీ బ్యాంకు డైరెక్టర్ కోంద్రు స్వప్న శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ కోంద్రుమల్లేష్,ఐలయ్య, శ్రీశైలం,సిద్దాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ కాలేజీని సందర్శించిన జిల్లా కలెక్టర్ హైమావతి





నేటి ప్రభాత సూర్య/ గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :
సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఐటిఐ కాలేజీని సందర్శించిన జిల్లా కలెక్టర్ హైమావతి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐటిఐ కాలేజీల్లో ఆధునిక టెక్నాలజీతో కూడిన కోర్సులు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచే ఏరంగాల్లో రాణించాలని ఉన్నదో వారికి కావలసిన మిషన్లు కూడా అందుబాటులో ఉన్నాయని పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులు, అందరూ తమ్మకు నచ్చిన కోర్సులు ఎంచుకొని వేరే జాబ్ లకు వెళ్లే ఛాన్స్ ఉందని అందుకు అందరూ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. అనంతరం కుకునూరు పల్లి మండల కేంద్రమైన రామచంద్రాపురంలో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పనులను పర్యవేక్షించారు.

# ఫార్మాసిటీ గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటన

- ఫార్మాసిటీ గ్రామాల అభివృద్ధికి కృషి
- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- పలు అభివృద్ధి పనులు ప్రారంభం
- కురుమిద్ద లో 120 మంది రైతులకు అన్యాయం
- మా భూములు గుంజుకుండ్రు.. పరిహారం ఇవ్వలేదు
- ఎమ్మెల్యేతో మొరపెట్టుకున్న ఫార్మా రైతులు



యాచారం నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 21):
ఫార్మాసిటీ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలో ఫార్మాసిటీ గ్రామాలు తాడిపర్తి, కురుమిద్ద పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. తాడిపర్తి లో గ్రామపంచాయతీ బిల్డింగ్, బీసీ కమ్యూనిటీ హాల్ , యాదవ సంఘం కమ్యూనిటీ హాల్, పాఠశాలలో మరుగు దొడ్డు, ఎస్సీ కమ్యూనిటీ హాల్ , సిసి రోడ్లు, అండర్ డ్రైనేజ్ పనులు 641.00 లక్షలు టీజీ ఐఐసి ద్వార నిధులు కేటాయించారు. అలాగే కురుమిద్ద లో ఎస్సీ కమ్యూనిటీ హాల్, జిపి బిల్డింగ్ ప్రవరి గూడ, గౌడ సంఘం బిల్డింగ్, అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు 386.00 లక్షలు టీజీఐసీ ద్వారా నిధులు కేటాయించారు. అభివృద్ధి పనులు వేగంగా చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.
మా భూములు గుంజుకున్రు.. పరిహారం ఇవ్వలేదు
కురుమిద్ద గ్రామములో 120 మంది రైతులకు అన్యాయం జరిగిందని ఫార్మా రైతులు ఎమ్మెల్యే రంగారెడ్డికి వివరించారు. 5 ఎకరాలు భూమి ఉన్నది, పొజిషన్లో ఉన్నాము, కానీ రెవిన్యూ అధికారులు 3 ఎకరాలు రికార్డులు రాశారు. కొంతమందికి మూడెకరాలు పొజిషన్లో ఉన్న, 2 ఎకరాలు రికార్డులో రాశారు. ఇలా 120 మంది రైతులకు అన్యాయం జరిగినట్లు ఎమ్మెల్యే కి చెప్పారు. భూములు లేని వాళ్లకు డబ్బులు వచ్చాయి. ఎలా ఇచ్చారు., ఎట్లా వచ్చాయి. అని రైతులు ప్రశ్నించారు. వెంటనే ఆర్డీవో అనంత్ రెడ్డితో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడారు. ఫార్మా గ్రామాలలో ప్రతి ఇంటింటికి రెవిన్యూ అధికారులు సమీక్ష చేయాలన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు అన్యాయం చేశారు. ఈ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి అన్యాయం జరగకూడదని రెవిన్ అధికారులతో ఎమ్మెల్యే ఘాటుగా ప్రశ్నించారు. గ్రామంలో నీటి సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే ని కోరారు. గత 15 రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రాక అనేక ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యేతో చెప్పారు. మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే చెప్పారు. భూములు కోల్పోయిన రైతులకు ప్లాట్లు పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ లిక్కి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు బందె రాజశేఖర్ రెడ్డి, దూసరి రమేష్, మాజీ ఉపసర్పంచ్ గోపలి జోసెఫ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పల భాస్కర్, డిసిసి అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, అరవింద్ నాయక్, మోటి శ్రీశైలం, బీసీ సెల్ మండల అధ్యక్షుడు వరికుప్పల తిరుమలేష్, మండల జంగయ్య, పాశం జయప్రకాష్, ముచ్చర్ల సంపత్, సామ నిరంజన్, రెడ్డి వెంకట్ రెడ్డి బ్రదర్స్, దార చెన్నయ్య, ఎంపీడీవో కే రాధారాణి, ఎంపీ ఓ శ్రీలత, డిటి కీర్తిసాగర్, గ్రామ సెక్రెటరీలు, ఏసిపి కెవిపి రాజ్, సీఐ సత్యనారాయణ, ఎస్సై సైదులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





## పేదల ఇండ్ల స్థలాల అక్రమ పట్టాను రద్దు చేయాలి

బైంసా సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా







నేటి ప్రభాత సూర్య నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21
బైంసా మండలం హంపోలి గ్రామంలో పేదల ఇండ్ల స్థలాలను అక్రమంగా చేసిన పట్టాను రద్దు చేయాలని, అదే స్థలంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి జె.రాజు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక బైంసా సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా జె రాజు మాట్లాడుతూ 1983లో వరదల కారణంగా 16/ఆ,16/ఈ,సర్వే నెంబర్ లోని ఐదు ఎకరాల పట్టా భూమిని కొని ఎస్సీ ఎస్టీ లకు ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరిగింది . ఆ భూమిలోని ఇండ్లను కూలగొట్టి అక్రమంగా పట్టా చేసుకోవడం జరిగింది. ఈ అక్రమ పట్టాను రద్దు చేయాలని తహసీల్దార్, ఆర్డిఓ లు, పై అధికారులకు నివేదికలు పంపిన ఇప్పటికీ రద్దు కాలేదని తెలిపారు.
ఈ అక్రమ పట్టా చేసిన అప్పటి తహసీల్దార్ పైన చర్యలు తీసుకోవాలని, అక్రమ పట్టాను రద్దు చేయాలని, రద్దు చేసే వరకు సర్వే నెంబర్ 16/ఈ, 16/ఆ లను నిషేధిత భూముల జాబితాలో పెట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం హరిత గ్రామస్తులు విట్టల్ గంగారం సాయినాథ్ సురేష్ బాబు ఎల్లన్న భోజన్న నరసన్న తదితరులు పాల్గొన్నారు.

## విత్తన గణపతినీ పూజిద్దాం .. పర్యావరణాన్ని కాపాడుదాం.



నేటి ప్రభాత సూర్య / గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :
గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేన వ్యవస్థాపకులు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్, చేపట్టిన పర్యావరణ పరిరక్షణలో భాగంగా సిద్దిపేట జిల్లా హరితసేన కోఆర్డినేటర్ చెప్యాలా రాజేశ్వరరావు నేతృత్వంలో గ్రీన్ ఇండియా చాలెంజ్ మర్కుక్ మండల కోఆర్డినేటర్ రాపోలు రాము గౌడ్ ఆధ్వర్యంలో అంగడి కిష్టాపూర్ గ్రామంలో సీనియర్ నాయకులకు విత్తన గణపతినీ అందించడం జరిగింది.

## ఎమ్మెల్సీ అంజిరెడ్డికి స్వాగతం పలికిన బిజెపి నాయకులు



నేటి ప్రభాత సూర్య ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 21
గత మూడు రోజులుగా పోడు భూముల సమస్య పరిష్కారం కోసం,జీవో నంబర్ 49 శాశ్వతంగా రద్దు చేయాలని నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్న సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు సంఘీభావం తెలిపేందుకు విచ్చేస్తున్న ఎమ్మెల్సీ అంజి రెడ్డి మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని ఐబి వద్ద బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు.
ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యాల ఏమాజీ,జిల్లా ఉపాధ్య క్షులు పులగం తిరుపతి,జిల్లా కార్యదర్శి గోవర్ధన్,జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, సీనియర్ నాయకులు చిలువేరు శేషగిరి,అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్,జిల్లా కార్యవర్గ సభ్యులు కేశెట్టి విజయ్, జిల్లా ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి పాగిడి చిరంజీవి, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్, మండల ఉపాధ్యక్షులు రేవెల్లి శ్రీనివాస్, మండల కోశాధికారి రాచర్ల సురేష్ జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావణ్, సీనియర్ నాయకులు అజ్మీర శ్రీనివాస్,దుర్గ చరణ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి అరికెల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో సంతాపూర్ గ్రామంలో బోనాల సంబరాలు

షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 21):
కేశంపేట్ మండల పరిధిలోని సంతాపూర్ గ్రామంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో జరిగే బోనాలు ఈసారి కూడా అంగరంగ వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ .. “మన సాంప్రదాయాలు, సంస్కృతి కాపాడుకోవడం బాధ్యత మనదే. ప్రతి హిందూ కుటుంబం తమ ఆచార వ్యవహారాల ప్రకారం పాల్గొని ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనందదాయకం” అని తెలిపారు.





గ్రామంలో అన్ని వర్గాలు కలిసిమెలిసి ఒకే దాటిపై ఐక్యతగా పాల్గొని వేడుకలను మరింత విశిష్టంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంజయ్య, కర్రెడ్ల నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొరముని రాజు, కారింగుల అంజయ్య, సురేందర్ రెడ్డి, శివకుమార్, రాజు, కృష్ణయ్య, పెద్ద అంజయ్యతో పాటు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొని బోనాల ఉత్సవాలను విజయవంతం చేశారు.

# పెన్షన్ బిక్ష కాదు ఉద్యోగి హక్కు

పిఆర్టియు మండల అధ్యక్ష కార్యదర్శులు రేబల్లి శ్రీనివాసరావు తుమ్మ కుమార్




నేటి ప్రభాత సూర్య/ గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :
సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ చలో ఇందిర పార్క్ , చలో హైదరాబాద్ పిఆర్టియు మహా ధర్నా పోస్టర్ ను మధ్యాహ్న భోజన విరామ సమయంలో పిఆర్టియు మర్కుక్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు రేబల్లి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్ లు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కొత్త నరేందర్ రెడ్డి, కూచిరెడ్డి, రామకృష్ణారెడ్డి, నర్సింలు, షాబుద్దీన్ రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు రజిత, రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదిరెడ్డి, గణేష్, శ్రీధర్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు సరితా దేవి, సీనియర్ నాయకులు రమణారావు వెంకటేశ్వర్ రెడ్డి, పద్మా రెడ్డి నాగేశ్వరరావు, సిద్దయ్య ,కృష్ణ, బుచ్చయ్య స్వామి మహిళా ఉపాధ్యాయులు భూజాత, వందన, ఫౌజియా, మాధవి హేమలత, ఉమారాణి, స్వాతి, శైలజ, శకుంతల మండల అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్, మండల నాయకులు మోతిరామ్, పాఠశాల సిబ్బంది మునీర్ , రాములు,సమక్షంలో మహా ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రేబల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సిపిఎస్ అంతం-పి ఆర్ టి యు పంతం అని, పెన్షన్ ఉద్యోగి యొక్క హక్కుగా ఉండాలని, 2004లో ప్రారంభమైన సిపిఎస్ భూతాన్ని తరిమికొట్టాలంటే పిఆర్టియు అనే నాలుగు అక్షరాలు తారక మంత్రమని, హైదరాబాదులోని సెప్టెంబర్ 1న ఇందిరాపార్క్ వద్ద మన సంఘ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, మన రాష్ట్ర సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మన రాష్ట్ర నాయకులు వంగ మహేందర్ రెడ్డి, నాయకత్వంలో జరిగే మహాధర్నాలో ప్రతి ఉపాధ్యాయులు పాల్గొనాలని పిలిపించారు. దీనికి రాష్ట్ర నాయకత్వం సూచించిన విధంగా ప్రతి ఒక్కరూ నల్లటి వస్త్రాలు ధరించి నిరసన తెలపాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణకు హాజరైన రాష్ట్ర బాధ్యులకు జిల్లా బాధ్యులకు మండల బాధ్యులకు మహిళా కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నిరుపేద పద్మశాలి కుటుంబానికి అండగా నిలిచిన పద్మశాలి సంఘ నాయకులు



**నేటి ప్రభాత సూర్య/ గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో నిరుపేద పద్మశాలి కుటుంబానికి చెందిన సిరిగాద యాదగిరి అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న పద్మశాలి సంఘ నాయకులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం సుమారు రూ,70,000 అందజేసి ఆ నిరుపేద పద్మశాలి కుటుంబానికి అండగా నిలిచారు. ఆ కుటుంబానికి భవిష్యత్తులో తగిన సహాయ సహకారాలు అందజేస్తామని, ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఈ సందర్భంగా పద్మశాలి సంఘ నాయకులు తెలిపారు. ఆపదలో ఉన్న వారికి సహాయ సహకారాలు అందజేస్తూ పలువురికి ఆదర్శంగా పద్మశాలి సంఘం నాయకులు నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో టివైఆర్ ఫౌండేషన్ చైర్మన్ తలకొక్కుల రాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, రాష్ట్ర పద్మశాలి ఉపాధ్యక్షులు ఆడేపు బాలచంద్రం, పద్మశాలి మాజీ అధ్యక్షులు గాడిపల్లి శ్రీనివాస్, తలకొక్కల దుర్గాప్రసాద్, మార్కండేయ దేవాలయం అధ్యక్షులు గడ్డమీద ఆంజనేయులు, దేవాలయ సలహాదారులు గాడిపల్లి విజయ్ కుమార్, జిల్లా ప్రచార కార్యదర్శి గాడిపల్లి బలరాం, స్వర్గం చంద్రం, సిద్దిపేట జిల్లా యువజన సంఘం అధ్యక్షులు గాడిపల్లి అనూప్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ యువజన సంఘం అధ్యక్షులు ప్రేమ్ కుమార్, ఉపాధ్యక్షులు సంభవి చంద్రమౌళి ప్రధాన కార్యదర్శి హనుమాన్ల నాగరాజు, సలహాదారులు గాడిపల్లి ఎల్లం రాజు, ఏదెల్లి విష్ణువర్ధన్, దేవసాని హనుమాన్ దాస్, తౌటి నాగులు, పెద్దూరి నారాయణ, మెరుగు శ్రీనివాస్, నల్ల శివకుమార్, దేవసాని పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మార్కుక్ విద్యార్థులకు బ్లాంకెట్‌ల వితరణ



**నేటి ప్రభాత సూర్య / గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :** శ్రీకర ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్, ఐ డి ఎ బొల్లారం వారి సౌజన్యంతో అందులో పని చేస్తున్న చేతిరెడ్డి శ్యామ్ రెడ్డి, ఆర్ ఎం డి మేనేజర్, గౌర వెంకట్, సహాయంతో, శ్రీ చేతిరెడ్డి బూపతిరెడ్డి ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల పాములపర్తి,సుధాకర్ రెడ్డి మార్కుక్ చొరవతో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మార్కుక్ విద్యార్థులకు 220 బ్లాంకెట్లు సుమారు ఎనభై వేల రూపాయల విలువైనవి బ్లాంకెట్లును గురువారం రోజున మధ్యాహ్నం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకట రాములు, పాల్గొని వారి యొక్క దాతృత్వం కు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు బాగా చదివి అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయినిలు, హరిబాబు,సి సి ఓ, విద్యార్థినిలు, పాల్గొని ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా మండల ప్రాథమిక స్థాయి టిఎల్‌ఎం మేళ నిర్వహణ




**నేటి ప్రభాత సూర్య/ గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ప్రజ్ఞాపూర్ బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం సమగ్ర శిక్ష ఆదేశానుసారం గజ్వేల్ మండల ఎఫ్ ఎల్ ఎన్ ప్రాథమిక స్థాయి టిఎల్ఎం మేళాని ఘనంగా నిర్వహించడం జరిగింది. మండలంలోని ప్రాథమిక స్థాయి పాఠశాలల ఉపాధ్యాయులు తమ పాఠశాలలో విద్యార్థులకు బోధన అభ్యసన ప్రక్రియలో ఉపయోగించే ఉపకరణాలను మేళాలో ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా గజ్వేల్ మండల విద్యాధికారి వై. కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడానికి బోధనాభ్యసన పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయని వాటిని ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు సమర్థవంతంగా ఎఫ్.ఎల్.ఎన్ లో భాగంగా విరివిగా ఉపయోగిస్తూ విద్యార్థుల ప్రగతి పెంపొందించడానికి కృషి చేస్తున్నారని తెలియజేశారు. మండల స్థాయిలో ప్రదర్శించిన టి.ఎల్.ఎమ్ ల నుండి పది ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎం.డి కరీముద్దీన్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏ సుగుణాకర్, పి శ్రీనివాస్ రెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు టి కిష్టారెడ్డి ,శ్రీధర్ రెడ్డి, టీ భాస్కర్ , ప్రోగ్రాం అసిస్టెంట్ ఇన్ చార్జెస్ పి అనురాధ, ఎస్ కే హఫీజ్ ఆర్పీలు ఎం శ్రీనివాస్, టి.లింగం, పి. వెంకటేశం, పి శ్యామల విద్యాసాగర్, సిహెచ్ సురేష్, జి.కనకరాజు కే ప్రవీణ్ చారి, ఉపాధ్యాయునిఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి...

- విగ్రహాల ఏర్పాటుకు ఆన్లైన్ ద్వారా సమాచారం అందించాలి
- వినాయక ఉత్సవాలను ప్రశాంతంగాజరుపుకోవాలి
- శాంతి కమిటీసమావేశంలో తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య

**నేటి ప్రభాత సూర్య ఉమ్మడి జిల్లా ఆదిలాబాద్ బ్యూరోఆగస్టు 21** వినాయక విగ్రహాల ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర పోలీసుల వెబ్సైట్లో ఉన్న గణేష్ విగ్రహాల ఏర్పాటు ఊరేగింపు కోసం అనుమతి కోసం తప్పనిసరిగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య అన్నారు ..గురువారం రోజున తాండూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై కిరణ్ కుమార్ ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్ లింకును క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం అది



ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం మండపం ఎత్తు, కమిటీ సభ్యుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లు , విగ్రహం ప్రతిష్టించే రోజు, నిమజ్జనం చేసే రోజు తేదీ సమయం పూర్తిగా నమోదు చేయాలని సిఐ తెలిపారు. అదేవిధంగా మండపాక వద్ద వినియోగించే విద్యుత్ని సంబంధిత అధికారులచే అనుమతి తీసుకొని ప్రమాదం జరగకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.. అలాగే మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని రాత్రి 10:00 నుంచి ఉదయం తెల్లవారు జామున వరకు ఎలాంటి స్పీకర్లను వినియోగించరాదన్నారు. అదేవిధంగా చివరి రోజు డీజేలకు అనుమతి లేదని సాంప్రదాయ పద్ధతులో శోభాయాత్రను



నిర్వహించుకోవాలన్నారు. పోలీస్ సిబ్బంది 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని సహాయం కోసం 100 నెంబర్ కు సమాచారం అందించాలన్నారు. వినాయక చవితి ఉత్సవాలు ముగిసేంతవరకు ప్రతి ఒక్కరూ పోలీసు వారి సూచనలు పాటించాలని శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఏ. ఈ జాన్ తో పాటు ముస్లిం మత పెద్దలు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు ,మండపాల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# 25న జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయం ముందు జర్నలిస్టుల ఆందోళన

- 29న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం జిల్లా కలెక్టరేట్ ఎదుట టీ యూ డబ్ల్యూ జే ఆందోళన
- గాండ్ల రాజశేఖర్ జాతీయ సభ్యునిగా ఏకగ్రీవ తీర్మానం
- జిల్లా అధ్యక్షులు కొండూరు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంక గారి భూమయ్య

**నేటి ప్రభాత సూర్య నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21** నిర్మల్ జిల్లాలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్య మరోసారి తెరపైకి వచ్చింది. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీ యూ డబ్ల్యూ జే ) జిల్లా కమిటీ ఇటీవల నిర్వహించిన సమావేశంలో ఈ సమస్య పరిష్కారం కోసం రెండు దశల ఆందోళన కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించిందని జిల్లా అధ్యక్షులు కొండూరు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంక గారి భూమయ్య తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా, గాండ్ల రాజశేఖర్‌ను జాతీయ కమిటీ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొండూరు రవీందర్, ప్రధాన కార్యదర్శి వెంక గారి భూమయ్య మాట్లాడుతూ, జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన ఇంటి స్థలాల



విషయంలో జరుగుతున్న జాప్యాన్ని ప్రస్తావించారు. రాష్ట్రంలో అనేక చోట్ల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించినప్పటికీ, నిర్మల్ జిల్లాలో మాత్రం ఈ ప్రక్రియలో పురోగతి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సమస్యను పరిష్కరించడానికి, మొదటి దశగా ఈ నెల 25వ తేదీన మండల స్థాయిలో నిరసన చేపట్టాలని నిర్ణయించారు. ఆ రోజు అన్ని మండల కేంద్రాల్లోని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించి, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రాలు అందజేయనున్నారు.

రెండో దశలో, ఈ నెల 29వ తేదీన జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట భారీ ఆందోళన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ ఆందోళనలో జిల్లాలోని అన్ని మండలాల నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ డిమాండ్లను




కలెక్టర్‌కు విన్నవించాలని నిర్ణయించారు. ప్రభుత్వం స్పందించే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా, కొంతకాలంగా నిలిచిపోయిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వెంటనే పూర్తి చేసి, జిల్లా మహాసభను నిర్వహించాలని కూడా తీర్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రమోద్ రెడ్డి, జిల్లా స్పెషల్ మీడియా కన్వీనర్ యోగేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి వేణుగోపాల్, గుమ్ముల అశోక్, పూసల పోశెట్టి, రాచమల్ల రాజశేఖర్, టి. రవీందర్, జిల్లా సంయుక్త కార్యదర్శి జల్దా మనోజ్, సట్ల హనుమన్లు , ప్రచార కార్యదర్శి రాజేశ్వర్, జిల్లా కార్యవర్గ సభ్యులు షిండే మహేష్, కొల్లి రాజేశ్వర్, డిఎస్ మధు పలువురు జర్నలిస్టు నాయకులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే ఉపేక్షించేది లేదు

### మర్కుక్ ఎస్సై దామోదర్

**నేటి ప్రభాత సూర్య / గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :** శాంతి భద్రతలకు అటంకం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని మర్కుక్ ఎస్ఐ దామోదర్ తెలిపారు. గురువారం రోజున మర్కుక్ పోలీస్ స్టేషన్లో మండల పరిధిలోని 16 గ్రామాల వినాయక మండపాల నిర్వహణ కమిటీ సభ్యులతో శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండపం ఏర్పాటు చేయడానికి ముందు పోలీస్ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎటువంటి ప్రమాదం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుని విద్యుత్ తీగల పరికరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగించే ప్రదేశాలలో మండపం లేకుండా చూసుకోవాలని మండపం ఏర్పాటు చేసే స్థలం సురక్షితంగా ఉండేలా చూసుకోవాలని లౌడ్ స్పీకర్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ప్లాస్టిక్ వాడకాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించాలని ఏదైనా అత్యవసర




పరిస్థితి తలెత్తితే ఎదుర్కొనే వాటికి సిద్ధంగా ఉండాలని అన్నారు . భగవంతుడిని భక్తితో పూజిస్తే చాలని ఎంత ఎత్తైన విగ్రహం పెట్టుకున్నామన్నది ముఖ్యం కాదనీ అన్నారు. పండగను భక్తిశ్రద్ధలతో గొప్ప పండగలా నిర్వహించుకోవాలని ఎలాంటి అవాంతరాలు కలిగించకుండా మండపాలు నిర్మించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రవీందర్,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్నసాగర్లో కొత్త లొల్లి



- తాత్కాలికంగా ఒకరికి డబుల్ ఇల్లు.
- రిజిస్ట్రేషన్ మరొకరికి..
- ఖాళీ చేయించడంతో మనస్థాపం
- భార్యాపిల్లలతో కలిసి అదృశ్యం

**నేటి ప్రభాత సూర్య / గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :** మల్లన్నసాగర్ కాలనీలో కొత్త లొల్లి షురూ అయింది. గతంలో గ్రామాన్ని ఖాళీ చేయించిన సమ యంలో ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామానికి చెందిన అరికెల చంద్రంకు తాత్కాలికంగా ఓ డబుల్ బెడ్రూం ఇంటిని కేటాయించారు. ఆర్అం డ్ఆర్ ప్యాకేజీలో భాగంగా ఆ ఇంటిని రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని అప్పటి అధికారులు హామీ ఇవ్వడంతో చంద్రం తనకు వచ్చిన ప్యాకేజీ డబ్బులతో ఇంటిని బాగు చేయించుకున్నారు. ఇదే ఇంటిని గ్రామానికి చెందిన మరో భాధితుడికి రిజిస్ట్రేషన్ చేయడంతో సదరు వ్యక్తిని ఇంటిని ఖాళీ చేయించాలని అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. అతను సిద్దిపేట ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం గజ్వేల్ ఆర్, పోలీసుల సహకారంతో ఇంట్లోని వస్తువులను పక్కన గదిలో పెట్టి ఇంటిని రిజిస్ట్రేషన్ అయిన వ్యక్తికి అప్పగించారు. దీంతో అధికారులతో చంద్రం వాగ్వాదానికి దిగారు. తాను ఇంటి మరమ్మత్తులకు దాదాపుగా రూ. 12లక్షలు వెచ్చించానని, ఆ డబ్బులు ఇప్పించాలని చంద్రం కోరాడు. తన ఇంటిని అధికారులు బలవంతంగా ఖాళీ చేయిస్తున్నారనిఆవేదనచెందినచంద్రం తన భార్యపిల్లలతో సహా కనిపించకుండా పోయాడు. దీంతో అధికారులపై చంద్రం తండ్రి బాలయ్య గజ్వేల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. చంద్రంకు రావాల్సిన ఆర్అండ్ఆర్లో భాగంగా ప్యాకేజీ, ఫ్లాటు, ఇంటి నిర్మాణానికి డబ్బులు వచ్చాయని, అయి నప్పటికి ఖాళీ చేయడం లేదని అధికా రులు తెలిపారు. గ్రామస్థులు మాట్లాడుతూ... చంద్రంకు న్యాయంగా రావాల్సిన మరమ్మత్తుల డబ్బులు ఇప్పించాలన్నారు. గతంలో అధికారులే ఇంటి మరమ్మతుకు సంబంధించి అంచనా వేసి రూ. 8 లక్షలుగా తేల్చారని, ప్రస్తుతం అదే అధికారులు బయటకు పంపించడం సరికా దన్నారు. చంద్రం కుటుంబసభ్యుల ఆచూకీ కోసం గ్రామస్థులు మల్లన్నసాగర్ కట్టపైవెతుకుతున్నట్లు తెలిసింది.

## భక్తి శ్రద్ధలతో కోట మైసమ్మ అమ్మవారికి కిరీటము, వడ్డానం బహుకరణ

### గ్రామస్తులు బోనాలతో అమ్మవారికి పూజలు





**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 21):** కేశంపేట మండల కేంద్రంలోని వేముల నర్వ గ్రామపంచాయతీలో జరుగుతున్న బోనాల మహోత్సవాల్లో భాగంగా నేడు కోట మైసమ్మ అమ్మవారికి కొత్త కిరీటము మరియు వడ్డానం భాహుకరణ చేశారు. భక్తుల నిండైన అర్పణతో సుమారు 40,000 వేల రూపాయల వ్యయంతో వెండితో తయారు చేసిన కిరీటం, వడ్డానాన్ని అమ్మవారిని అలకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాతలు వున్నవాడ అర్చన రమేష్ గౌడ్, వరలక్ష్మి మనోహర్ గౌడ్, రాజేశ్వరి, పూజారి వేణుగోపాల్ శర్మ, నరసింహ, ప్రభాకర్ పాల్గొని అమ్మవారి కటాక్షం కురవాలని ప్రార్థించారు.

గ్రామస్తులు, భక్తులు బోనాలతో గణనీయంగా హాజరై మహోత్సవ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.

## మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు

**మంచిర్యాల జిల్లా, నేటి ప్రభాత సూర్య. ఆగష్టు. 21:బెల్లంపల్లి :**



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఇటీవలే పద్మశ్రీ అవార్డు అందుకున్న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగను, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్ గురువారం బెల్లంపల్లిలో మర్యాదపూర్వకంగా కలిశారు.

బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి కళావేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రవీణ్, మాదిగను శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మాదిగకు పద్మశ్రీ అవార్డు లభించినందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ మాదిగ గారు ఎప్పటికీ వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తూ, సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తున్నారు. ఆయనకు లభించిన పద్మశ్రీ అవార్డు వెనుకబడిన వర్గాల గౌరవానికి ప్రతీక అన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ యూనియన్ నాయకులు, సింగరేణి కార్మిక నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

**పోలీసుల సలహాలు సూచనలు తప్పకుండా పాటించాలి**

**శాంతి భద్రతలకు సహకరించాలి**





**నేటి ప్రభాత సూర్య / గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :**
ప్రశాంతమైన వాతావరణం లో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి. పోలీసుల సలహాలు సూచనలు తప్పకుండా పాటించాలి. శాంతి భద్రతలకు సహకరించాలి. గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, మాట్లాడుతూ గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే ఆర్గనైజర్లు, కార్యవర్గ సభ్యులతో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నవరాత్రుల గురించి అవగాహన కల్పించడం జరిగింది. వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసేందుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సూచించారు. వెబ్ సైట్‌లో అప్లై చేసుకోవాలని సూచించారు. 2 బాక్స్ టైప్ లౌడ్ స్పీకర్లను మాత్రమే వాడాలని, రాత్రి 10 గం.నుంచి ఉ.6 వరకు వాటిని వినియోగించవద్దని తెలిపారు. పోలీస్ పర్మిషన్ తప్పనిసరి. కరెంట్ కనెక్షన్ కోసం డి డి అవసరం. విద్యుత్ అధికారుల పర్మిషన్ తప్పనిసరి. మండపాలతో రోడ్డు మొత్తం బ్లాక్ చేయొద్దు, కనీసం టూ వీలర్ వెళ్లేందుకైనా దారి ఇవ్వాలి. డీజే లకు అనుమతి లేదు. రాత్రి 10 దాటిన తర్వాత మైక్లు ఆఫ్ చేయాలి. సీసీ కెమెరాలు బిగించుకోవడం మేలు. ఫైర్ సేఫ్టీ కూడా తప్పక పాటించాలని, పాయింట్ బుక్ కూడా ఏర్పాటు చేసుకోవాలి. ఎలాంటి విద్యుత్ షాక్ తగలకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలి. వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని మండపాలు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ప్రశాంతమైన శాంతియుత వాతావరణంలో వినాయక ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే డయల్ 100 కు కాల్ చేసి తెలపాలని సూచించారు. మండపాల వద్ద నిర్వాహకులు తప్పకుండా ఒకరు ఉండాలని తెలిపారు. పోలీస్ పెట్రోలింగ్ కూడా ముమ్మరం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యంరాజు, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఏఈ మారుతి, ఎస్ఐ రఘుపతి, ఎఎస్ఐ పండరి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యంతో గణేష్ ఉత్సవాలు జరుపుకుందాం: ఏసిపి రవికుమార్



**మంచిర్యాల జిల్లా :నేటి ప్రభాత సూర్య. 21:బెల్లంపల్లి:**
రానున్న వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో, మత సామరస్యంతో విజయవంతంగా నిర్వహించుకోవాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ పిలుపునిచ్చారు. గురువారం మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ మత పెద్దల సమక్షంలో శాంతి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏసిపి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పండుగలు మన సంస్కృతికి, ఐక్యతకు ప్రతీకలు. వాటిని సహోదర భావంతో జరుపుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని తెలిపారు. ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తున్నారని స్పష్టం చేశారు. ప్రతి మండప నిర్వాహకులు ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని, అలాగే ప్రతి మండపంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం తప్పనిసరిగా పాటించాలని సూచించారు. గణేష్ నవరాత్రులలో డీజే సిస్టమ్‌లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని ఆయన హెచ్చరించారు.
~గే సోషల్ మీడియా ద్వారా వ్యాపించే అసత్య ప్రచారాలు, మత విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టుల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాంటి విషయాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోకూడదని హితవు పలికారు. తదుపరి మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, గణేష్ విగ్రహాల నిమజ్జనం సమయంలో ట్రాఫిక్ అంతరాయాలు తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ మత పెద్దలు మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, శాంతియుత వాతావరణాన్ని కాపాడటానికి కట్టుబడి ఉన్నామని వెల్లడించారు. శాంతి కమిటీ సమావేశంలో మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్, అదనపు ఎస్ఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, వివిధ మతాలకు చెందిన మత పెద్దలు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు. ఉత్సవాలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేలా అందరూ సహకరించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు.



# బాల్యాన్ని చిదిమేస్తున్న మొబైల్ గేమ్స్..!

- ఫోన్ గేమ్ డ్రగ్ కి బాలల విల విల..!
- తల్లిదండ్రుల శ్రద్ధ చూపకపోతే ఇంకా అంతే సంగతి..!
- ప్రాజెక్ట్ వర్క్ సాకుతో పిల్లలకు దగ్గరవుతున్న మొబైల్ ఫోన్స్..!
- ఆ హద్దు దాటితే..! మనోవిజ్ఞాన శాస్త్ర విపునాలో మాట సైతం విననని పిల్లలు
- పలు ప్రైవేట్ స్కూల్‌లలో పిల్లలకు మొబైల్ వాడొద్దని అవగాహన స్కిట్స్

**నేటి ప్రబాత సూర్య /నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21**
ఒకవైపు యువత డ్రగ్స్‌కు బానిసైతే.....! మరోవైపు బాలలు ఫోన్ మాయ లో పడి గేమ్స్ డ్రగ్స్ కి బానిసత్వం అవుతున్నారు పిల్లలు పుట్టగానే వారి ఎదుట అయిన వాళ్లు కనిపిస్తారో లేరో గాని స్టేటస్ ఫోటో క్యాప్చర్ కోసం మొబైల్ ఫోన్ మాత్రం వారి ఎదుట మొదట నిలుస్తుంది అన్నం తిననంటూ మారం చేస్తే దశ నుండి ఆటలు ఆడుతూ ఆనందంగా గడపడానికి సైతం పిల్లల చేతుల్లో మొబైల్ ఫోన్ కనబడుతుంది తాజాగా నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలో ఓ బాలుడు పబ్జి గేమ్ కి బానిస కాగా పేరెంట్స్ పబ్జి ఆడ వద్దని కట్టుదిట్టం చెయ్యడం తో ఉరేసుకున్న సంఘటనే ఎందుకు నిదర్శనం ఐదు నెలల కింద అరగంట గంట, గంట అంటూ ప్రారంభమైన మొబైల్ పబ్జి ఆట నేడు ఏకంగా పది గంటల నుండి దాదాపు 14 గంటల సమయం అదే ఆట ఆడే పరిస్థితికి తీసుకొచ్చి ప్రాణాలు పోయే పరిస్థితి వచ్చింది

**ప్రాజెక్ట్ వర్క్ పిల్లలకు మొబైల్ ఫోన్ దగ్గరగా..!**
లర్నింగ్ విథౌట్ బోర్డెన్ ఆల్టో సాగే కృత్యదార బోధనలో



భాగంగా పిల్లల ప్రాజెక్టు వర్క్ మొబైల్ ఫోన్ ఒక సాకుగా మారి ఫోన్ వాడడం వ్యసనంగా మారుతుంది మొదటగా ప్రాజెక్టు వర్క్ కి మొబైల్ ఫోన్లు వాడటం మొదలుపెట్టి విద్యార్థులు మెల్లమెల్లగా అందులో ఆటల వైపు దృష్టి సాగిస్తున్నారు ఇలా కొంచెం కొంచెంగా మొబైల్ వాడకం ప్రారంభమై బాలలు పూర్తిగా వాటికి అడిక్ట్ అవుతున్నారంటే అతిశయోక్తి కాదు ఇలా ఆటలాడుతూ పిల్లలు తమ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు

**సీజ్ దాటితే న్యూరో సైకియా ట్రిస్ట్ చెప్పినా మారడం లేదు..**
మొబైల్ ఫోన్ అతిగా వాడడం గేమ్స్ ఆడడం వంటి డిసీజెస్‌తో బాధపడుతున్న పిల్లలకి వారి తల్లిదండ్రులు న్యూరో సైకాలజిస్ట్, మనోవిజ్ఞాన నిపుణుల వద్దకు తీసుకు వెళ్లిన ఆ స్టేజి దాటడంతో వారి మాటల సైతం పిల్లలు లెక్కచేయడం లేదు బైంసా పట్టణంలో పబ్జి గేమ్ మాయలో పడి బాలుడు విషేంద్ర ఆత్మహత్య చేసుకోగా ఈ బాలుడు డాక్టర్ మాటలను సైతం లెక్కచేయరు ఆటలో మితిమీరిపోయిన ఆ బాలునికి రోజుకు రెండు గంటల గేమ్ ఆడాలంటూ న్యూరో సైకియాట్రిస్ట్ బాలుడికి సూచనగా...! కచ్చితంగా నేను పది గంటలే ఆడుతానంటూ డాక్టర్ తో అరగంట వాదిస్తూ సమాధానం ఇచ్చాడని ఎప్పుడూ గేమ్ మైకంలోనే ఉంటూ నైట్ అంతా



గేమ్ ఆడుతూ ఉదయం లేటుగా 11, 12 గంటలకు నిద్రలేచే వాడని పేరెంట్స్ తెలిపారు

**అవగాహనపై స్కూల్లో స్కిట్స్‌లు...**
ఇటీవల చాలా ప్రైవేట్ స్కూల్లో బైంసాల్లో మొబైల్ వాడకం పై అవగాహన తీసు కు రావడం కోసం ఉపాధ్యాయులు ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు స్కిట్లు సైతం ప్రదర్శించి చూపించారు పాఠశాల నుండి ఇంటికి వెళ్లిన పిల్లలు ఎంత సేపు మొబైల్ చూడడంతో జరిగే పరిణామాల పై విద్యార్థుల ముందు నాటిక స్కిట్స్ వేసే అవగాహన కల్పించారు.

# దిగజారుతున్న మీడియా విలువలను పరిరక్షించుకోవాలి

**అర్హులైన జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు వస్తాయి**

**త్వరలోనే నూతన అక్రిడేషన్ కార్డులు వస్తాయి**

**ప్రభుత్వ నిబంధనల మేరకే జర్నలిస్టులకు శిక్షణ తరగతులు**

**జర్నలిస్టులు మీడియా చట్టాలపై అవగాహన పెంచుకోవాలి**

**టీయూడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి సలీం**





**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 21):**
సమాజంలో దిగజారుతున్న మీడియా విలువలను పరిరక్షించుకునేందుకు జర్నలిస్టులందరూ ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని టియుడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి సలీం అన్నారు. గురువారం షాద్ నగర్ పట్టణ సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్ లో టీయూడబ్ల్యూజే ఐజేయు షాద్ నగర్ శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర మఫిషియల్ కమిటీ చైర్మన్ గుడుపల్లి శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి సలీంలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎండి సలీం మాట్లాడుతూ పడిపోతున్న మీడియా విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి జర్నలిస్టుపై ఉందని అన్నారు. సమాజంలో సోషల్ మీడియా వినియోగం ఎక్కువగా పెరిగిపోవడం వల్లనే మీడియాపై విలువలు తగ్గుతున్నాయని వివరించారు. సమాజంలో నాలుగవ స్తంభంగా ఉన్న జర్నలిజాన్ని కాపాడుకునేందుకు కృషి చేయాలని సూచించారు. మీడియా రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుందని. ప్రస్తుతం మీడియాలో విప్లవాత్మక మార్పులు వస్తున్నా యని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జర్నలిస్టులు మీడియా చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. జర్నలిస్టుల చట్టాలకై ప్రెస్ అకాడమీ ఆఫ్ ఇండియా ట్రిబ్యూనల్ గా పని చేస్తుందన్నారు. ఇది సుప్రీంకోర్టు అథారిటీలో పని చేస్తుందన్నారు. మీడియా సమాచారాన్ని సేకరించటతో పాటు వ్యవస్థలో వినోదాన్ని ఆనందాన్ని పంచటంలో ప్రజల అవసరాలను తీర్చేదిగా ఉండాలని వ్యాఖ్యనించారు. సమాజంలో ఎవరి మనోభావాలు దెబ్బతీసే విధంగా వార్తలు ఉండవద్దని సూచించారు. ప్రజా అవసరాలను తీర్చే విధంగా జర్నలిస్టులు పనిచేయాలనీ సూచించారు. రానున్న రోజుల్లో జర్నలిస్టుల సంక్షేమానికి మీడియా అకాడమీ పాటు పడుతుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రతకు పాటు పడుతుందన్నారు. ప్రజల ఆదరణ, గుర్తింపుతోనే జర్నలిస్టులకు రక్షణ కవచ మన్నారు. మీడియా ఎప్పుడు ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కార దిశగా కృషిచేయాలన్నారు. ప్రజా సమస్యలను, వాస్తవాలను ప్రతిబింబించే విధంగా వార్తలు ఉండాలన్నారు. సమాజంలో ఏవర్గాం మనోభావాలను దెబ్బతీ యవద్దన్నారు. దాటుతుందని, స్వీయ నియంత్రణ మనమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. సోషల్ మీడియా వేగంగా విస్తరిస్తుం దని, కొన్ని పర్యాయాలు హద్దులు దాటి ప్రవరిస్తుందన్నారు. సోషల్ మీడియాకు ప్రభుత్వం నుండి ఎలాంటి గుర్తింపు లేదన్నారు. సోషల్ మీడి యాను కట్టడి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కొన్ని చట్టాలను తీసుకొచ్చే ఆలోచనలో ఉందని వివరించారు. వాస్తవాలను చెప్పటమే జర్నలిస్టులకు రక్షణ.. ప్రజలకు ప్రయోజనాకరంగా ఉంటుందనీ అన్నారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇచ్చేందుకు కొత్త మార్గదర్శకాలు రూ పొందుతున్నాయని, త్వరలోనే కార్య రూపం దాల్చనుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, రక్షణ కోసం మీడియా అకాడమీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని పేర్కొన్నారు.

**అర్హులైన జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు వస్తాయి**
**టీయూడబ్ల్యూజే(ఐజేయు) మఫీషియల్ కమిటీ కన్వీనర్ జి. శ్రీనివాస్**
అర్హులైన జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డుల తోపాటు ఇండ్ల స్థలాలు త్వరలోనే వస్తాయని మఫిషియల్ కమిటీ కన్వీనర్ జీ శ్రీనివాస్ వివరించారు. త్వరలోనే హెల్త్ కార్డుల జారీపై విధి విధానాలను ప్రభుత్వం ప్రకటించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వంపై మీడియా అకాడమీ ఇప్పటికే పలుమార్లు ఒత్తిడి తీసుకువచ్చిందని వివరించారు. మీడియా విలువలను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. సోషల్ మీడియా అందుబాటులోకి రావడం తోనే నిజమైన జర్నలిస్టులకు గుర్తింపు అనేది లేకుండా పోతున్న మాట వాస్తవమని తెలిపారు. కొంతమంది తమ స్వార్థ పనుల కోసం మీడియాను అడ్డం పెట్టుకొని ఇస్తా రీతిన వ్యవహరిస్తున్నారని, అలాంటి వారికి రోజులు దగ్గర పడ్డాయని విషయాన్ని గ్రహించాలని పేర్కొన్నారు. ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య మీడియా వారధిగా పని చేయాలే తప్ప విమర్శలకు ఎప్పుడు తావివ్వరాదని సూచించారు. ఐక్యంగా ఉండి పోరాటాలు చేస్తే అనుకున్న లక్ష్యాలను సాధించుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

**దేశంలోనే అతిపెద్ద యూనియన్ టీయూడబ్ల్యూజే(ఐజే యు) ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు చెక్కల శ్రీశైలం**
దేశంలోనే అతిపెద్ద యూనియన్ టియుడబ్ల్యూజే (ఐజేయు) అన్న విషయాన్ని ప్రతి జర్నలిస్టు గుర్తుంచుకోవాలని ఎలక్ట్రానిక్ మీడియా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చెక్కల శ్రీశైలం సూచించారు. ఇలాంటి యూనియన్ ముందు ఎన్నో యూనియన్లు వచ్చి వెళ్లిపోయాయే తప్ప ఎక్కడ కూడా నిలువ లేవని గుర్తు చేశారు. గ్రామీణ స్థాయి విలేకరుల నుండి జిల్లా స్థాయి విలేకరుల వరకు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ టియుడబ్ల్యూజే (ఐజేయు) అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. జర్నలిస్టుల అభ్యున్నతి కోసం పాటుపడడమే కాకుండా ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గాలను అన్వేషిస్తున్న యూనియన్ అని గుర్తు చేశారు.

**షాద్ నగర్ డివిజన్ కమిటీ ఎన్నిక**
షాద్ నగర్ ప్రింట్ మీడియా నియోజకవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రింట్ మీడియా డివిజన్ అధ్యక్షులుగా బూర్గుల ఫణీంద్ర, (మెట్రో ఈవినింగ్) ఉపాధ్యక్షులుగా మల్లికార్జున్ (ప్రజాదర్బార్), బంగారు మల్లేష్ (ఆంధ్రజ్యోతి చౌదర్ గూడా), సంతోష్ (మన తెలంగాణ నందిగామ), ప్రధాన కార్యదర్శిగా నీరటి శివకుమార్ (అన్స్ ఇండియా షాద్ నగర్), ప్రచార కార్యదర్శిగా శేఖర్ యాదవ్ (ఆంధ్రజ్యోతి కేశంపేట), సంయుక్త కార్యదర్శిలుగా అల్వాల దర్శన్ గౌడ్ (నేటి ప్రభాత సూర్య), ఎం. అనిల్ కుమార్ (ప్రజాపక్షం కొత్తూరు), జగన్ (జై భారత్ న్యూస్ షాద్ నగర్), కోశాధికారిగా శ్రీనివాస్ (నేటి ప్రభాత సూర్య), కార్యవర్గ సభ్యులుగా యాదగిరి, సమీ, రవి, కార్తీక్, నూరుద్దీన్ లతోపాటు సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కొనియాల భాస్కర్, సంయుక్త కార్యదర్శి దన్నారం రమేష్, ఈసీ మెంబర్ ఇలియాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేందర్ యాదవ్, ఎలక్ట్రానిక్ మీడియా షాద్ నగర్ డివిజన్ అధ్యక్షులు నరసింహ, ప్రధాన కార్యదర్శి ఫయాజ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, జర్నలిస్టులు విష్ణు, రాజు, కాజా సోయల్, రియాజ్, సాబీర్, శేఖర్, శ్రీకాంత్, సంతోష్ కుమార్, శంకర్, సంపత్ కుమార్ మల్లికార్జున్, శివకుమార్, రజాక్, శ్రావణ్ కుమార్ గౌడ్, నాగరాజు, ఎండి సలీం, శ్రీనివాస్, రమేష్, కిరణ్ కుమార్, వెంకటేష్ గౌడ్, రత్నం, గణేష్ లు పాల్గొన్నారు.

# మల్లంపేటలో ఘనంగా పొలాల అమావాస్య వేడుకలు

**మంచిర్యాల జిల్లా,నేటి ప్రభాత సూర్య. ఆగష్టు. 21::**
కోటపల్లి మండలం, మల్లంపేట గ్రామంలో పొలాల అమావాస్య పండుగను గురువారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. పంటలు పుష్కలంగా పండాలని, పూర్వీకుల ఆశీర్వాదం లభించాలని గ్రామస్థులు ఈ పండుగను సంప్రదాయంగా ప్రతి ఏడాది జరుపుకుంటారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు, పురుషులు మట్టి ప్రతిమలతో ఎద్దులు, గురుగులను రూపొందించి, పూలు, రంగురంగుల వస్త్రాలతో అలంకరించారు. ఆ తర్వాత వాటిని ఇళ్లలో ప్రతిష్ఠించి సాంప్రదాయ ఆచారాలతో పూజలు చేశారు. పూర్వీకుల ఆత్మలకు పిండివంటలు, నైవేద్యాలు సమర్పించి కుటుంబ సమేతంగా పండుగను జరుపుకున్నారు. కుల సంప్రదాయం ప్రకారం పవిత్రమైన గోవులను ప్రత్యేకంగా పూజించారు. డప్పు వాయిద్యాల



నడుమ గ్రామస్తులు ఊరేగింపుగా మట్టి ప్రతిమలను తీసుకెళ్లి, చివరగా చెరువులో నిమజ్జనం చేశారు. గ్రామం అంతా ఉత్సాహభరితంగా మారి, సాంప్రదాయ వాతావరణంలో ఈ వేడుకలు కట్టుదిట్టంగా జరిగాయి. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, "పొలాల అమావాస్య పండుగ పంటల పండుగకు పునాది. ఇది రైతు జీవితంలో ప్రత్యేకమైన ప్రాధాన్యం కలిగిన పండుగ. పూర్వీకుల ఆశీర్వాదం, గోవుల పూజతో పంటలు బాగుంటాయని నమ్మకం ఉంది" అని తెలిపారు.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక


# రూ.4 కోట్లతో పరారైన బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్!






**మంచిర్యాల జిల్లా,నేటి ప్రభాత సూర్య. 21:చెన్నూరు:**
మంచిర్యాల జిల్లాలో మరో ఆర్థిక కుంభకోణం వెలుగులోకి వచ్చింది. చెన్నూరు పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( ఎస్ బి ఐ ) బ్రాంచ్-2లో భారీగా రూ.4 కోట్ల అవకతవకలు జరిగినట్లు అధికారులు గుర్తించారు.ప్రాథమిక సమాచారం ప్రకారం, బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ అక్రమాలకు పాల్పడి, భారీ నగదును ఎత్తుకెళ్లినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై ఉన్నతాధికారులు దర్యాప్తు ప్రారంభించారు.ఇదిలావుంటే, బ్యాంక్ మేనేజ్‌మెంట్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు ఎక్కడికి పారిపోయాడనే దానిపై ఆరా తీస్తున్నారు.

ఈ ఘటన వెనుక మరెవరైనా ఉన్నారా?అంత పెద్ద మొత్తాన్ని ఎలాంటి విధానంలో ఎత్తుకెళ్లారు?బ్యాంక్‌లో అంతర్గతంగా ఎవరైనా సహకరించారా? అనే కోణాల్లో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. స్థానికంగా ఈ ఘటన సంచలనం రేపింది.

# విద్యారంగ అభివృద్ధితో పాటు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాతా సూర్య.ఆగష్టు.21**
ప్రభుత్వ పాఠశాలల ద్వారా విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం బాబా నగర్ గ్రామంలోని ప్రభుత్వ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల, వసతి గృహం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, త్రాగునీరు, తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇద్దరు యువకులు మృతి

**చింతపల్లి-నేటి ప్రభాత సూర్య ఆగస్టు 21**
హైదరాబాదు- నాగార్జున సాగర్ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు యువకులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గొడకొండ్ల గ్రామ పంచాయతీ పరిధి లోని వి టీ నగర్ గ్రామానికి చెందిన కొడిదూటి నరసింహ్మ 23 సంవత్సరాలు, తల్లోజుసందీప్ చారి 22 సంవత్సరాలు ఇరువురు మిత్రులు కలసి(మాల్ )ఆర్టీసీ బస్టాండ్ నుండి మోటార్ బైకు పై పాత మాల్ వై పు వెళ్ళుచుండగా పద్మావతి ఆసుపత్రి సమిపం లో రోడ్డు పై డివైడర్ కు మోటర్ బైక్ బలంగా టీ కొట్టడంతో ఇరువురికి తీవ్రంగా గాయాలయ్యాయి. దీంతో గ్రామస్తులువెంటనే చింతపల్లి పోలీసులకు సమాచారం అందించారు. స్థానిక ప్రజలు గాయాల పాలైన ఇరువురి యువకులను లేపి పక్కనే ఉన్న ఆసుపత్రికి తరలిద్దామనుకోగా అప్పటికే ఇరువురి యువకులు ప్రాణాలు కోల్పోయారు ప్రమాదానికి కారణం రోడ్డు డి వైడర్ మధ్యలో అనుమతులు లేకుండా ప్రవేట్ అడ్వర్ టైజ్ మెంట్ బోర్డులు ఏర్పాటు చేయడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి రెండు నిండు ప్రాణాలు బలైనట్లు గ్రామ ప్రజలు ఆవేదన వక్తపరు స్తున్నారు. దీంతో





గ్రామంలో ఇరువురు యువకులు ఒకేసారి మృతి చెందడంతోగ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.అదే రాత్రి చింతపల్లి పోలీసులు మృతదేహాలను పోస్ట్ మార్ట్ నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన యువకుల తల్లి దండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సబ్ ఇన్స్పెక్టర్ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

# ప్రజల వినతిని తక్షణమే పరిష్కరించి పరిష్కరించాలి

**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్- నేటి ప్రభాత సూర్య, (ఆగస్ట్ 21)**
భూ భారతి దరఖాస్తులను, ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా త్వరగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి అన్నారు.గురువారం సాయంత్రం భూభారతి దరఖాస్తుల పై, ఇతర అంశాలపై సం బంధిత ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఇతర శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని సంబంధిత ఆర్డీవోలకు, తహసిల్దార్లకు సూచించారు. ప్రజలు దళారులను నమ్మవద్దని, వారిని నమ్మి మోసపోవద్దని ఆయన తెలిపారు. జిల్లాలో రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి పెండింగ్ పెట్టకుండా అన్ని మాడ్యుల్స్ ప్రకారం పరిశీలన చేసి పరిష్కరించాలని తెలిపారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, పరిష్కారం కాని దరఖాస్తులకు సంబంధించి వెంటనే సంబంధిత



దరఖాస్తుదారునికి సమాచారం అందించాలని ఆయన అన్నారు. పదేపదే అవే దరఖాస్తులు పునరావృతం అవుతున్నాయి. అలా కాకుండా వెంటనే పరిష్కరించాలని తెలిపారు.గోదాముల్లో నిల్వ ఉన్న బియ్యాన్ని పక్కదారికి మళ్ళించకుండా నేరుగా మిల్లులు చేరేందుకు పర్యవేక్షణ చేయాలని సివిల్ సప్లయ్ అధికారులకు సూచించారు. ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని ఆక్రమణలకు గురి కాకుండా చూడాలని, ఆక్రమణలకు గురైన భూములను స్వాధీనం చేసుకోవాలని, ఆక్రమణదారులు పై చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు తెలిపారు.ఈ టెలికాన్ఫరెన్స్ లో డిఆర్ఓ సంగీత, ఆర్డీవోలు తహసిల్దార్లు సివిల్ సప్లయ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొలువు కొనుగోలు కేంద్రాలు తక్షణమే ఏర్పాట్లు చేయాలి

**రంగారెడ్డిజిల్లాస్ కలెక్టరేట్- నేటి ప్రభాత సూర్య, ఆగస్ట్ 21**
రానున్న ఖరీఫ్ సీజన్లో అవసరమైన ధాన్యాన్ని సేకరించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ ఛాంబర్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లాలో 33 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ అంచనా వేసినందున, ఎక్కడ కూడా సమస్య తలెత్తకుండా ముందస్తుగా గుర్తించి పరిష్కరించాలన్నారు. ధాన్యం కొనుగోలు కై 33 కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు ఎలక్ట్రానిక్ పరికరాల పనితీరును మరొకసారి పరిశీలించాలని, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన పరికరాలను, గన్నీ బ్యాగులను, టార్పిలిన్స్



అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆయన సూచించారు. పౌర సరఫరాల శాఖ అధికారి వనజాత, జిల్లా మేనేజర్ గోపికృష్ణ, డీఆర్డీఓ శ్రీలత, వ్యవసాయ శాఖ అధికారి ఉష, జిల్లా కో ఆపరేటివ్ అధికారి సుధాకర్, మార్కెటింగ్ శాఖ అధికారి రియాజుద్దీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సాగర్ హైవేకి ది ఢిల్లీ వరల్డ్ స్కూల్

**ఫైర్ సేఫ్టీ పర్మిషన్ లేదు.. ఆట స్థలం లేదు..**

**మండల విద్యాధికారి ఉన్నట్టా లేనట్టా?....**

**తుర్కయంజాల్ -నేటి ప్రభాత సూర్య :**
గుర్తింపులేని పాఠశాలలు విద్యార్థుల పాలిట శాపంగా మారుతున్నాయి. పాఠశాలకు గుర్తింపే ఉండదు.. ఫీజులు మాత్రం లక్షల్లో వసూలు చేస్తారు. అడ్మిషన్ ఫీజు, బుక్స్, యూనిఫాం, ప్రాజెక్టు తదితర పేర్లతో తల్లిదండ్రుల నుంచి అందినకాడికి లాగేస్తారు. ఏ మాత్రం విద్యాశాఖ నిబంధనలు పాటించకుండా దర్జాగా అడ్మిషన్ల ప్రక్రియ జరుపుతారు. చదువులు చెబుతూ మధ్యమధ్యలో ఫీజుల వసూళ్లు చేపట్టి డబ్బులు సంపాదిస్తారు.తుర్కయంజాల్ పురపాలక సంఘం పరిధిలోని 19 వార్డు సాగర్ రహదారి పై అనుమతి లేని సెల్లార్ తో కూడిన కమర్షియల్ బిల్డింగ్‌లో ది ఢిల్లీ వరల్డ్ స్కూల్ కు విద్యా శాఖ నుంచి తాత్కాలిక పర్మిషన్ తీసుకొని పాఠశాలను నిర్వహిస్తున్నారు. నిబంధనలకు పాతరేసి..... భవనానికి గాని.. స్కూల్‌కు ఎటువంటి అనుమతులు లేకున్నా పాఠశాల నిర్వహిస్తుండటం విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచింది. సాగర్ ప్రధాన రహదారికి స్కూల్ ఉండడంతో విద్యార్థులకు ప్రాణహాని జరిగే అవకాశాలు కూడా ఉంటాయి. వీటన్నింటినీ దృష్టి లో ఉంచుకొని తాత్కాలిక పర్మిషన్ అధికారులు ఎలా ఇస్తారని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

పాఠశాల స్థాపించాలంటే విద్యాశాఖ నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. అందులో ముఖ్యంగా మద్యం దుఖాణాలు, ప్రార్ధన మందిరాలకు పాఠశాల దూరంగా ఉండాలి. 24 శాఖల నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్




(ఎన్ఓసీ) తీసుకోవాలి. భవన రిజిస్ట్రేషన్, అగ్ని మాపకం తప్పనిసరి. అయితే ది ఢిల్లీ వరల్డ్ స్కూల్ కు అనుమతి లేకుండానే పాఠశాలను నిర్వహిస్తున్నారు. అనుమతి లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలపై మండల విద్యాధికారి చర్యలు తీసుకోకపోవడంతో మతాలబ్ ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నారు.

నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784
SPORTS స్పోర్ట్స్



## ఒలింపిక్స్ కోసం బిడ్ వేయండి

**భారత్‌కు ఆస్ట్రేలియా మద్దతు**

2036 ఒలింపిక్స్ ఆతిథ్యం కోసం భారత్ బిడ్ వేయడానికి సిద్ధమవుతుండగా, ఆ దిశగా ఆస్ట్రేలియా తమ మద్దతును ప్రకటించింది. అహ్మదాబాద్‌ను కేంద్రంగా చేసుకుని భారత్ ఈ మహా క్రీడా సమరాన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోందని సమాచారం. ఈ క్రమంలో భారత్‌కు కావాల్సిన సహకారం అందించేందుకు తాము ముందుంటామని ఆస్ట్రేలియా హై కమిషనర్ ఫిలిప్ గ్రీన్ వెల్లడించారు. భారీ క్రీడా సమరాల నిర్వహణలో మాకు విస్తృత అనుభవం ఉంది. భారత్‌తో భాగస్వామ్యం కలగాలని కోరుకుంటున్నాం. ఆస్ట్రేలియా ఇప్పటికే 2032 ఒలింపిక్స్ కోసం సిద్ధమవుతోంది. భారత్ కూడా కామన్వెల్త్, ఆసియా గేమ్స్, ఒలింపిక్స్ నిర్వహణపై అడుగులు వేస్తుండటం సంతోషకరం. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియాన్ని ఆస్ట్రేలియా సంస్థ డిజైన్ చేసింది. కాబట్టి భారత్‌కు ఈ మహా ఈవెంట్‌ను నిర్వహించడంలో పెద్ద అడ్డంకులు ఉండవు" అని ఆయన అన్నారు.






# ఎక్కడైనా ఆడొచ్చు! భారత్‌లో వద్దు!!

**క్రీడా పోటీల్లో పాకిస్తాన్- భారత్ మ్యాచ్‌లపై ప్రభుత్వం నిర్ణయం**

పాకిస్థాన్‌తో జరిగే ఎలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనకూడదని భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు ద్వైపాక్షిక పోటీ?లో భాగంగా పాకిస్థాన్ జట్టు భారత్‌కు వచ్చేందుకు అనుమతి ఇవ్వబోమని తేల్చి చెప్పింది. అయితే అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాకిస్థాన్‌తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఈ క్రమంలోనే త్వరలో జరగబోయే ఆసియా కప్?లో భారత్?ను ఆడకుండా అడ్డుకోబోమని కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మేరకు భారత్- పాకిస్థాన్ అంతర్జాతీయ మ్యాచ్‌లపై కొత్త విధానాన్ని ప్రటించింది. ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని వివరించింది. అయితే, ఒలింపిక్ ఛార్టర్ ప్రకారం అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాకిస్థాన్‌తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో సంబంధాలు తెంచుకోవాలన్న డిమాండ్లు పెద్ద ఎత్తున వచ్చాయి. దీంతో ఇటీవలే జరిగిన వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో కూడా భారత్- పాక్ మ్యాచ్ జరగలేదు. ఈ పరిస్థితుల్లో ఆసియా కప్‌లో ఏమి జరుగుతుందన్న దానిపై క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూశారు. అయితే, తాజాగా కేంద్రం అంగీకారం తెలపడంతో భారత్-పాక్ మ్యాచ్ జరగనుంది. ఈ టోర్నీలో గ్రూప్ దశలో రెండు సార్లు తలపడే అవకాశం ఉంది. సెప్టెంబర్ 14, 21 తేదీ (గ్రూప్, సూపర్ 4 దశ)ల్లో భారత్-పాక్ మ్యాచ్ ఆడనుంది.

# స్వార్థంగా ఆడితేనే టీమ్‌లో చోటు!

**భారత సీనియర్ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్**

ఆసియా కప్ 2025 కోసం భారత టీ20 జట్టులో స్టార్ ఆటగాళ్లు యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్‌లను చేర్చకపోవడం తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ నిర్ణయంపై భారత సీనియర్ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ సెలక్షన్ కమిటీపై తీవ్రంగా మండిపడ్డారు. జట్టు కోసం ఆడే ఆటగాళ్లకు ఇదేనా గతి? ఇకపై వారు స్వార్థంగా ఆడాలని భావిస్తారని అశ్విన్ విమర్శలు గుప్పించారు. అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ.. యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్‌లను జట్టు నుంచి తొలగించడంపై తన ఆవేదనను వ్యక్తం చేశారు. "జట్టును ఎంపిక చేయడం చాలా కష్టమైన పని, కొంతమందిని తప్పించాల్సి ఉంటుంది. కానీ యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్ విషయంలో జరిగింది చాలా బాధాకరం. ఇది అన్యాయం" అని అశ్విన్ అన్నారు. "యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్ వంటి ఆటగాళ్లు చాలా అరుదుగా దొరుకుతారు. వారు తమ వ్యక్తిగత రికార్డుల కోసం కాకుండా, జట్టు కోసం, జట్టు స్ట్రైక్ రేట్ కోసం ఆడతారు. అలాంటి ఆటగాళ్లను మీరు జట్టు నుండి తొలగిస్తే, అది వారికి తప్పుడు సంకేతాలు పంపుతుంది" అని అశ్విన్ పేర్కొన్నారు. ఈ వివాదంపై అశ్విన్ చేసిన ఓ వ్యాఖ్య పెద్ద చర్చకు దారితీసింది. "ఒకవేళ నేను యశస్వి జైస్వాల్ లేదా శ్రేయస్ అయ్యర్‌లా ఉండి ఉంటే, నేను మళ్లీ ఇలాంటి రిస్క్ తీసుకోను. నా సగటును పెంచుకోవడానికి, జట్టులో నా స్థానాన్ని నిలబెట్టుకోవడానికి నా కోసం ఆడటం మొదలుపెడతాను" అని అశ్విన్ ఘాటుగా చెప్పారు. జట్టు ప్రయోజనాల కోసం దూకుడుగా ఆడి ఔటయ్యే ఆటగాళ్లను పక్కన పెట్టడం, వారిని స్వార్థంగా ఆడేలా ప్రోత్సహిస్తుందని రవిచంద్రన్ అశ్విన్ ప్రధానంగా ఆరోపించారు. కాగా.. శుభ్‌మన్ గిల్ స్వార్థంగా ఆడతాడని చాలా కాలంగా విమర్శలు ఉన్నాయి. అయినప్పటికీ అతడికి భారత జట్టు వైస్-కెప్టెన్సీ లభించింది. గత 2025 ఐపీఎల్ సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ 604 పరుగులు చేసి, పంజాబ్ కింగ్స్ జట్టును 11 సంవత్సరాల తర్వాత ఫైనల్‌కు చేర్చారు. అలాగే, యశస్వి జైస్వాల్ 14 మ్యాచ్‌లలో 559 పరుగులు చేశారు. అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లలో కూడా జైస్వాల్ 164 అనే అద్భుతమైన స్ట్రైక్ రేట్‌ను కలిగి ఉన్నారు. ఇంత అద్భుతంగా రాణించిన తర్వాత కూడా యశస్వి జైస్వాల్‌కు రిజర్వ్ ప్లేయర్ల జాబితాలో మాత్రమే చోటు దక్కింది. శ్రేయస్ అయ్యర్‌ను పూర్తిగా పక్కన పెట్టారు. శ్రేయస్‌కు కనీసం రిజర్వ్ ప్లేయర్‌గా కూడా అవకాశం లభించలేదు. సెలక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగార్కర్ ఈ విషయంపై స్పందిస్తూ, "అభిషేక్ శర్మ బౌలింగ్ కూడా చేయగలడు కాబట్టి జైస్వాల్‌కు బదులుగా అతడిని ఎంపిక చేశారు. శ్రేయస్ అయ్యర్‌ను ఏ ఆటగాడికి బదులుగా చేర్చాలి? ఇది అతని తప్పు కాదు, మా తప్పు కూడా కాదు" అని చెప్పారు.



## సెలెక్టర్ల కమిటీ నుంచి శరత్‌కు ఉద్వాసన?

**అజిత్ అగార్కర్ కాంట్రాక్ట్ మార్చిన బీసీసీఐ**

టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పొడిగించింది. సెలెక్టర్ల కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించేందుకు ఆయనతో కుదుర్చుకున్న కాంట్రాక్టు వ్యవధిని 2026 జూన్ వరకు పొడిగించింది. దీనిపై కొన్ని నెలల ముందే బీసీసీఐ నిర్ణయాన్ని తీసుకున్నప్పటికీ, తాజాగా గురువారం రోజు ఈ విషయం బయటికి వచ్చింది. ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొనేలా భారత క్రికెట్ జట్టును కూర్చడంలో అజిత్ అగార్కర్ చూపుతున్న నేర్పు, సమయ స్ఫూర్తి బీసీసీఐ పెద్దలను ఆకట్టుకుంటోంది. అందుకే ఆయన పదవీ కాలాన్ని పెంచినట్లు తెలిసింది.




## శ్రీవారిని దర్శించుకున్న నాగచైతన్య దంపతులు

తిరుమల శ్రీవారిని సినీ ప్రముఖులు దర్శించుకున్నారు. గురువారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో అక్కినేని నాగచైతన్య, శోభిత దంపతులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో నాగచైతన్య దంపతులకు పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. సినీ దర్శకుడు తివిక్రమ్ శ్రీవారిని దర్శించుకున్నారు.



నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784
CINEMA సినిమా




## విశ్వంభర మరో వాయిదా

**వచ్చే ఏడాదికి మార్చినట్లు చిరు వెల్లడి**

మెగాస్టార్ చిరంజీవి హీరోగా రూపొందుతున్న చిత్రం 'విశ్వంభర' సినిమాకు వశిష్ఠ దర్శకత్వం వహిస్తుండగా, చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ చిత్రం ఇప్పటికే చాలాసార్లు వాయిదా పడింది. వాస్తవానికి 2025 సంక్రాంతికే ఈ సినిమా రిలీజ్ కావల్సి ఉన్నా సమ్మర్‌కి పోస్ట్ పోన్ చేశారు. అయితే ఇప్పటికే మూవీకి సంబంధించి విడుదలైన గ్లింప్స్ కి నెగిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా విఎఫ్ఎక్స్ గురించి చాలా నెగిటివ్ కామెంట్స్ వినిపించాయి. దీంతో నిర్మాతలు క్వాలిటీ విషయంలో కాంప్రమైజ్ కాకూడదు అని భావించి మూవీని అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. క్వాలిటీ ఔట్‌పుట్‌తోనే సినిమాని జనాల్లోకి వదలాలని భావించారు చిత్ర బృందం. కొద్ది సేపటి క్రితం యూవీ క్రియేషన్ చిన్న వీడియోని విడుదల చేయగా, ఇందులో చిరంజీవి ఆసక్తికర విషయాలు తెలియజేశారు. మూవీ ఆలస్యానికి కారణం మీకు అత్యున్నత ప్రమాణాలతో, బెస్ట్ క్వాలిటీతో మూవీని మన ముందుకు తీసుకురావాలనే చిత్ర బృందం ఇంత సమయం తీసుకుంటుందని చిరంజీవి అన్నారు. ఇది చందమామ కథలాగా సాగిపోయే అద్భుతమై కథ. చిన్న పిల్లలతో పాటు పెద్దవాళ్లలో ఉండే చిన్న పిల్లలకి ఈ సినిమా బాగా నచ్చుతుందని చిరంజీవి అన్నారు. ఇక మూవీని 2026 సమ్మర్‌కి విడుదల చేయనున్నట్టు చిరంజీవి స్వయంగా చెప్పుకొచ్చారు. మూవీ విషయానికి వస్తే.. ఈ చిత్రం భారత పురాణాల ఆధారంగా రూపొందుతున్న ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్. 'మన పురాణాల ప్రకారం మొత్తం 14 లోకాలు ఉన్నాయని చెబుతారు. యమలోకం, పాతాళం, స్వర్గం వంటి వాటి వరకు సినిమాల్లో చాలామంది చూపించారు. కానీ 'విశ్వంభర'లో ఆ 14 లోకాలకు మూలమైన 'సత్యలోకాన్ని' చూపించబోతున్నాం అని ఇటీవల దర్శకుడు చెప్పుకొచ్చారు. ఈ కథలో కథానాయకుడు ఆ లోకానికి ఎలా వెళ్తాడు? అక్కడి నుంచి కథానాయికను భూమిపైకి ఎలా తీసుకొస్తాడు? అన్న అంశం చుట్టూ సినిమా ఉంటుందని చెప్పాడు. ఇది ఒక రకమైన మిస్టిక్ యాత్రగా ఉంటుందని సమాచారం.



## దర్శకత్వంలోకి నేహాశర్మ

చిరుత సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది నేహ శర్మ. ఈ సినిమా తర్వాత నేహ శర్మ పలు తెలుగు, హిందీ సినిమాల్లో నటించినా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయాయి. అయితే నేహ శర్మ సినిమాలతో బ్రేక్ అందుకోలేకపోయినా ఏమాత్రం నిరాశ చెందకుండా సోషల్ మీడియా ద్వారా అభిమానులతో టచ్‌లో ఉంటూ అందరిలో జోష్ నింపుతోంది. కాగా ఈ భామకు సంబంధించిన ఆసక్తికర వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ బ్యూటీ- ఇక డైరెక్టర్‌గా తన లక్‌ను పరీక్షించుకు నేందుకు రెడీ అవుతుంది. బాలీవుడ్ స్టార్ యాక్టర్ అజయ్ దేవ్‌గన్ నిర్మించనున్న పీరియాడిక్ క్రియేచర్ డ్రామాకు నేహాశర్మ దర్శకత్వం వహించనుందన్న వార్త ఇప్పుడు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. ఓ లీడింగ్ ఓటీటీ ఎ÷-లాట్‌ఫాం భాగస్వామ్యంతో 1945 బ్యాక్ డ్రాప్‌లో సాగే కథ నేపథ్యంలో రాబోయే సినిమాను నేహాశర్మ డైరెక్ట్ చేయనుందంటూ బీటౌన్‌లో కథనాలు రౌండప్ చేస్తున్నాయి.మరి అజయ్ దేవ్‌గన్ టీ-ం ఎలాంటి కథను రెడీ చేసిందనేది ప్రస్తుతానికి సస్పెన్స్‌లో ఉండగా.. గ్లామర్ డాళ్ నేహ శర్మ దర్శకత్వం వహిస్తుందన్న వార్తలతో సినిమాపై క్యూరియాసిటీ- అమాంతం పెరిగిపోతుంది. సిద్ధాంత్ చతుర్వేది, మోహిత్ రైనా లీడ్ రోల్స్‌లో నటించనున్న ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది అక్టోబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ షురూ కానున్నట్టు- సమాచారం. మేకర్స్ ఈ చిత్రాన్ని 2026లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారట. ఇక హీరోయిన్‌గా సరైన బ్రేక్ అందుకోలేకపోయిన నేహాశర్మ దర్శకురాలిగా మంచి సక్సెస్ అందుకోవాలని అందరూ విష్ చేస్తున్నారు.

Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510. Editor: Polagoni Rajesh, epaper. www.prabhatha suryaa.com. Email. Prabhatasurya838 @gmail.com. PRGI REG NO.TGTEL/25/A0784.